1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 263 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 30 ఆగస్టు 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 263 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 30 August 2025 PAGES : 8 PRICE : 3/-

# జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీలో పెట్టుబడి అవకాశాలు!

**విశాఖలో ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు**
**వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం**
**అమరావతిలో చాప్టర్ ఏర్పాటుపై ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటన**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 29)**
ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లలో ఈ రంగాల్లో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులను సాధిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్‌కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా, సుస్థిరంగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఆహార శుద్ధి రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని, భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ రంగంలో భారత్ మరింత -మిగతా 2లో

## సుగాలి ప్రీతి కేసు.. పవన్ పై ఆరోపణల నేపథ్యంలో జనసేన స్పందన



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 29)**
కేసును పవన్ పట్టించుకోవడం లేదని సుగాలి ప్రీతి తల్లి ఆరోపణ
పవన్ కల్యాణ్ వల్లే ఈ కేసు వెలుగులోకి వచ్చిందన్న జనసేన
గతంలో పవన్ చేసిన పోరాటాన్ని గుర్తు చేసిన వైనం

కర్నూలుకు చెందిన సుగాలి ప్రీతి హత్య కేసు వ్యవహారం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ కేసును పట్టించుకోవడం లేదని ప్రీతి తల్లి పార్వతి చేసిన ఆరోపణలపై జనసేన పార్టీ ఘాటుగా స్పందించింది. పవన్ కల్యాణ్ అనే వ్యక్తి గొంతెత్తకపోయి ఉంటే, ఈ కేసు ఎప్పుడో మరుగున పడిపోయేదని పేర్కొంది. సాయం పొందిన వారు కృతజ్ఞత చూపకపోవడం కూడా తప్పే అవుతుందని వ్యాఖ్యానించింది. జనసేన విడుదల చేసిన ప్రకటన ప్రకారం, 2017 ఆగస్టులో సుగాలి ప్రీతి హత్య జరగ్గా, ఈ ఘటన 2019 డిసెంబర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. 2019 ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ, బాధితురాలి తల్లిదండ్రులు పార్టీ కార్యాలయానికి వచ్చి మొరపెట్టుకోగానే పవన్ చలించిపోయారని, వారికి న్యాయం జరిగే వరకు పోరాడతానని హామీ ఇచ్చారని జనసేన గుర్తు చేసింది. అప్పటి వైసీపీ ప్రభుత్వం ఈ కేసుపై అసెంబ్లీలో చర్చించాలని, లేదంటే కర్నూలులో భారీ నిరసన చేపడతామని హెచ్చరించిన విషయాన్ని ప్రస్తావించింది.
ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో, 2020 ఫిబ్రవరి 12న 'ర్యాలీ ఫర్ జస్టిస్' పేరుతో పవన్ కల్యాణ్ కర్నూలులో భారీ ర్యాలీ నిర్వహించారని జనసేన తెలిపింది. ఆ సభలో సుగాలి ప్రీతి తల్లి పార్వతి మాట్లాడుతూ, తమ బిడ్డకు న్యాయం కోసం గళం విప్పిన మొదటి నాయకుడు పవన్ కల్యాణే అని -మిగతా 2లో

## రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమన్న మంత్రి**
**రాష్ట్ర అభివృద్ధిలో చార్టర్డ్ అకౌంటెంట్లు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని వ్యాఖ్య**
**ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉన్నామన్న లోకేశ్**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 29)**
2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బృహత్తర ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు (సీఏలు) కేవలం భాగస్వాములుగా కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) నిర్వహించిన 'అర్థసమృద్ధి-2025' -మిగతా 2లో

## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే టోక్యోలో మోదీ

**టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం**
**ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని**
**త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమా**

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 29)**
భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ -మిగతా 2లో



## ట్రంప్‌ను బాకా ఊదుకోనివ్వలేదని భారత్‌పై వ్యక్తిగత కక్ష: జెఫరీస్



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 29)**
పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల వేళ మధ్యవర్తిత్వానికి భారత్ అవకాశం ఇవ్వకపోవడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోపానికి కారణమని అమెరికా ఫైనాన్షియల్ సేవల సంస్థ జెఫరీస్ పేర్కొంది. ఈ మధ్యవర్తిత్వం చూపి నోబెల్ శాంతి బహుమతి అభ్యర్థిత్వానికి ఆయన పేరును బాకా ఊదుకోవడానికి భారత్ అనుమతించలేదని తెలిపింది. దీంతో భంగపడిన ట్రంప్ పెంచుకొన్న వ్యక్తిగత కోపం భారత్‌పై 50శాతం సుంకాలకు కారణమని పేర్కొంది. అమెరికా వాణిజ్య భాగస్వాములపై విధించిన వాటిల్లో ఇవే అత్యధికమని పేర్కొంది. ఫలితంగా ఇరు దేశాల సంబంధాలు కుప్పకూలుతున్నాయని అభిప్రాయపడింది. కశ్మీర్ సహా పాకిస్థాన్‌తో జరుగుతున్న దీర్ఘకాలిక వివాదాల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వానికి ఎటువంటి ఆస్కారం లేదని భారత్ మొదటి నుంచి చెబుతూనే ఉంది. భారత్ వైఖరి తెలిసి కూడా.. టారిఫ్‌ల బూచి చూపి ఆ సైనిక -మిగతా 2లో



2

## రుషికొండ భవనాల వినియోగంపై ఏపీ ప్రభుత్వం దృష్టి

భవనాలను ఎలా వినియోగించుకోవాలనే అంశంపై కసరత్తు
అధ్యయనం చేసేందుకు
ముగ్గురు మంత్రులతో కమిటీ ఏర్పాటు

## ఫలించిన చంద్రబాబు కృషి... 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి కృష్ణమ్మ

**19 నియోజకవర్గాలను తాకుతూ 10 రిజర్వాయర్లను నింపుతూ శ్రీశైలం నుంచి నదీ జలాలు**
**రాయలసీమను కోనసీమ చేసేలా రికార్డు టైంలో హంద్రీ-నీవా విస్తరణ పనులు**
**కుప్పం నియోజకవర్గంలో కృష్ణమ్మకు జల హారతి ఇవ్వనున్న చంద్రబాబు**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 29)**
రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు నాడు ఎన్టీఆర్ వివిధ ప్రాజెక్టులకు శ్రీకారం చుడితే, ఆయన కలను చంద్రబాబు సాకారం చేస్తున్నారు. సీమ పల్లెల్లోకి నీళ్లు పారించారు. సీమకు పూర్తి స్థాయిలో కృష్ణా జలాలు అనేవి ఇన్నేళ్లూ కల.. కానీ ఇప్పుడు అది నిజం. ఈ కలను చంద్రబాబు నిజం చేశారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనేది మొదటి నుంచి తెలుగు దేశం పార్టీ సంకల్పం. సీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అయితే, వాటిని ముందుకు తీసుకువెళ్లి ఆ కలను నిజం చేసింది చంద్రబాబు నాయుడు. అతి తక్కువ వర్షపాతం ఉండే సీమ జిల్లాల్లో నీళ్లతోనే సీమ ప్రజల స్థితిగతులు మారుతాయని ఇరిగేషన్‌కు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఈ క్రమంలో హంద్రీ నీవాకు ఉమ్మడి రాష్ట్రంలో 1999 జులై 9న చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ రోజు బీడు భూముల్లో నీళ్లు పారేలా చేశారు. ఇదంతా రాత్రికి రాత్రి జరగలేదు. 2014 నుంచి నేటి వరకు ప్రభుత్వం భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులపై నిధుల ఖర్చు చేయడం వల్ల నేడు హంద్రీనీవా నీళ్లు చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు భూములకు చేరాయి.

**హెచ్ఎన్ఎస్ఎస్ కు నాడు అత్యంత ప్రాధాన్యం**
హంద్రీనీవా ప్రాజెక్టుపై 2014-19 మధ్య రూ.4,183 కోట్లు ఖర్చు పెట్టి చంద్రబాబు ప్రాజెక్టును పరుగులు పెట్టించారు. 2019లో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు గ్రహణం పట్టించింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సీజన్‌లో ఎలాగైనా నీళ్లు ఇవ్వాలని లక్ష్యంతో పనుల్లో వేగం పెంచారు. రికార్డు స్థాయిలో కేవలం 100 రోజుల్లో మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పనులు -మిగతా 2లో

## మోదీకి జపాన్ పూజారి కానుక.. ఏమిటీ 'దరూమా డాల్'?

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 29)**
భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా టోక్యోలో పర్యటిస్తున్న ప్రధాని మోదీ ప్రముఖులతో వరుసగా భేటీ అవుతున్నారు. ఈ సందర్భంగా అక్కడి ఓ ఆలయ పూజారి మోదీకి 'దరూమా డాల్'ను కానుకగా అందించడం ఆకర్షణగా నిలిచింది. జపాన్ సంప్రదాయంలో అదృష్టం, పట్టుదలకు చిహ్నంగా భావించే ఈ బొమ్మను.. ఇరుదేశాల మధ్య సుహృద్భావానికి ప్రతీకగా అందించినట్లు సమాచారం.



జపాన్ సాంస్కృతిక చిహ్నాల్లో దరూమా డాల్ ఒకటి. అదృష్టం, పట్టుదల, స్థిరత్వానికి ప్రతీక. గుండ్రటి ఆకారంలో ఉండే ఈ ప్రతిమ ప్రకాశవంతమైన రంగులో ఉంటుంది. చాన్ బౌద్ధమత స్థాపకుడిగా పేర్కొనే బోధిధర్మ ఆధారంగా దీన్ని రూపొందించినట్లు చెబుతారు. దాన్ని నెట్టినా.. నిటారుగా నిలబడటం దీని లక్షణం. ఇందుకు అనువైన బరువులో దీన్ని రూపొందిస్తారు. ఏడుసార్లు కిందపడినా ఎనిమిదోసారి లేచి నిలబడాలనే అర్థం వచ్చే ఓ జపనీస్ సామెతను -మిగతా 2లో

## జగన్ కోసమే మోదీ సీబీఐ గొంతు నొక్కారు: షర్మిల

**వివేకా హత్య కేసుపై వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు**
**మోదీకి జగన్ దత్తపుత్రుడంటూ తీవ్ర విమర్శలు**
**అన్ని ఆధారాలున్నా దోషులకు శిక్ష పడటం లేదని ఆవేదన**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 29)**
తన చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విషయంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి జగన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీకి జగన్ దత్తపుత్రుడని, అందుకే జగన్‌ను, ఆయన సోదరుడు అవినాశ్ రెడ్డిని కాపాడటం కోసం మోదీ సీబీఐ గొంతు -మిగతా 2లో



## జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్‌కు

# ఏపీలో పెట్టుబడి అవకాశాలు!

వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఆహార శుద్ధిలో ఆంధ్రప్రదేశ్ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని అన్నారు. అలాగే జీవీఎస్ఏలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని, దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని తెలిపారు. అదేవిధంగా 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆక్వా హబ్‌గా ఉందని స్పష్టం చేశారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ లో అవకాశాలు- ప్రోత్సాహకాలు**

ఆంధ్రప్రదేశ్‌లో ఆహార శుద్ధి రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. విస్తృతమైన మౌలిక సదుపాయాలు కూడా ఆంధ్రప్రదేశ్ సొంతమని పెట్టుబడిదారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని అన్నారు. ఆహారం, పానీయాల యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, సుగంధ ద్రవ్యాలు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం వెల్లడించారు. గత ఏడాది రాష్ట్రానికి ఆహార శుద్ధి రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు.

## రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ తెలిపారు. సీఏలు కేవలం ఖాతా పుస్తకాలు సరిచూసే ఆడిటర్లు మాత్రమే కాదని, బాధ్యతకు, జవాబుదారీతనానికి ప్రతిరూపాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బ్రాండ్ అంబాసడర్లుగా మారి, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో నైతిక సలహాలు అందించాలని కోరారు. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ రంగంలో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు ఐసీఏఐ చొరవ చూపాలని సూచించారు.

**ఒకే రాజధాని.. ప్రాంతీయ అభివృద్ధి** : 'ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' అనే నినాదంతో తాము ముందుకెళ్తున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అనంతపురంలో ఆటోమొబైల్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. మరో ఏడాదిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తయితే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

**పాలనలో సాంకేతికతకు పెద్దపీట** : పరిపాలనలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఏఐ ఆధారిత పాలన ద్వారా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 700 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాల వల్లే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసీఏఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్, ఇతర ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలేటోక్యోలో మోదీ

పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవలం వ్యూహాత్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఈ రెండు దేశాల కలయిక ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు. సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు"

## మొదటిపేజీ తరువాయి

అని మోదీ తెలిపారు. ఈ రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

## ట్రంప్‌ను బాకా ఊదుకోనివ్వలేదని భారత్‌పై వ్యక్తిగత కక్ష: జెఫరీస్

ఘర్షణను ఆపినట్టు ప్రచారం చేసుకోవడం మొదలుపెట్టారని జెఫరీస్ పేర్కొంది. భారత్ ఆంక్షలను ఎదుర్కొంటూ కూడా 'మూడో పార్టీ జోక్యం అక్కర్లేదు' అన్న తమ సిద్ధాంతానికి భారత్ కట్టుబడి ఉందని జెఫరీస్ వెల్లడించింది. ఈ ఘర్షణే భారత్‌తో సంబంధాలను దెబ్బతీస్తోందని అభిప్రాయపడింది.

**అవసరమైతే అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తా.. జేడీ వాన్స్ సంచలన వ్యాఖ్యలు**

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. ఈ క్రమంలోనే ఇరుదేశాల మధ్య అణుయుద్ధాన్ని తాను తప్పించానని, సుంకాల విధిస్తానంటూ భారత్‌ను భయపెట్టి కాల్పుల విరమణకు ఒప్పించానని ట్రంప్ ప్రకటించుకున్నారు. అయితే, ఈ ప్రకటనను భారత్ కొట్టిపారేసింది. పాక్ నుంచే కాల్పుల విరమణ ప్రతిపాదన వచ్చిందని, అన్ని రకాలుగా ఆలోచించి అంగీకరించామని స్పష్టం చేసింది. అయినప్పటికీ.. పలుమార్లు ట్రంప్ పాత పాటే పాడారు. ఈ ఏడాది ప్రారంభంలోనూ కశ్మీర్ అంశంలో మధ్యవర్తిత్వం వహించేందుకు అమెరికా సిద్ధంగా ఉందని ట్రంప్ గతంలో తెలిపారు. అయినప్పటికీ అమెరికా మధ్యవర్తిత్వానికి భారత్ సుముఖత వ్యక్తం చేయకపోవడంతో సుంకాల రూపంలో భారత్‌పై ట్రంప్ ఆంక్షలు విధిస్తున్నారని జెఫరీస్ తన నివేదికలో పేర్కొంది. భారత్-అమెరికా మధ్య మరో వివాదాస్పద అంశం వ్యవసాయమని వెల్లడించింది. ట్రంప్ కార్యవర్గం భారత్ వ్యవసాయం, పాల ఉత్పత్తుల మార్కెట్లోకి ప్రవేశం కోరుతోంది. కానీ, 250 మిలియన్ల మంది రైతులు ఆధారపడిన ఆ మార్కెట్‌ను తెరిచేందుకు మోదీ సర్కారు ససేమిరా అంటోందని వెల్లడించింది.

## మోదీకి జపాన్ పూజారి కానుక.. ఏమిటీ 'దరూమా డాల్'?

ప్రతిబింబిస్తుందని విశ్వసిస్తారు. లక్ష్యాలను నిర్దేశించుకోవడం, ఆ కలలను సాకారం చేసుకోవాలన్న భావనకు దీనిని ఉపయోగిస్తారు. ఈ ప్రతిమను కొనుగోలు చేసినప్పుడు.. దాని రెండు కళ్లు తెలుపు రంగులోనే వదిలేసి ఉంటాయి. కొనుగోలు చేసిన వ్యక్తి ఏదైనా కోరిక లేదా లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే.. తొలుత ఆ బొమ్మ ఎడమ కన్నును నల్లటి సిరాతో నింపాలి. ఆ కోరిక లేదా లక్ష్యం నెరవేరినప్పుడు మాత్రమే కుడి కన్నును సిరాతో పూర్తిచేయాలి. తద్వారా నిబద్ధత, లక్ష్య ఛేదనకు సజీవ సాక్ష్యంగా ఈ ప్రతిమ నిలిచినట్లుగా భావిస్తారు. కుటుంబాలు, వ్యాపారస్తులతోపాటు రాజకీయ నాయకులు కూడా తమ పురోగతికి చిహ్నంగా దీన్ని ఉపయోగిస్తారు.

## జగన్ కోసమే మోదీ సీబీఐ గొంతు నొక్కారు: షర్మిల

నొక్కుతున్నారని ఆరోపించారు. వివేకా హత్య కేసు దర్యాప్తును ప్రస్తావిస్తూ, ఈ కేసులో మళ్లీ విచారణ ఎందుకు చేపట్టరని ప్రభుత్వాన్ని షర్మిల సూటిగా ప్రశ్నించారు. "వై నాట్?" అంటూ నిలదీశారు. ఇన్నేళ్లుగా న్యాయం కోసం పోరాటం చేస్తున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వివేకా కుమార్తె సునీత చేస్తున్న పోరాటంలో పూర్తి న్యాయం ఉందని, ఆమెకు తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ పనితీరుపై షర్మిల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "సీబీఐ అనేది మోదీ చేతిలో ఒక కీలుబొమ్మగా మారిపోయింది. నిజంగా సీబీఐ చిత్తశుద్ధితో పనిచేసి ఉంటే ఈపాటికే దోషులకు శిక్ష పడేది" అని అన్నారు. హత్య జరిగినప్పుడు సంఘటనా స్థలంలో అవినాశ్ రెడ్డి ఉన్నారని చెప్పడానికి గూగుల్ మ్యాప్ లొకేషన్లతో సహా బలమైన ఆధారాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇన్ని సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ, అవినాశ్ రెడ్డిని కాపాడటానికే దర్యాప్తును నీరుగారుస్తున్నారని ఆమె ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు సరిగ్గా జరగడం లేదని సునీత చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉందని షర్మిల పేర్కొన్నారు.

## ఫలించిన చంద్రబాబు కృషి... 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి కృష్ణమ్మ

పూర్తి చేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు. సాగు బాగుంటేనే... రాష్ట్రం బాగుంటుంది సాగు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ చెబుతారు. చెప్పడమే కాదు.. దాన్ని చేసి చూపించాలన్న సంకల్పంతోనే రికార్డు స్థాయిలో చేపట్టిన హంద్రీ-నీవా కాల్వ విస్తరణ పనులతో సీమకు జలకళ వచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతోంది. విస్తరించిన కాల్వల ద్వారా పరుగులు పెడుతున్న కృష్ణమ్మ 19 నియోజకవర్గాలను తాకింది. 10 రిజర్వాయర్‌లను నింపుతోంది. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురం జిల్లాలో జీడిపల్లి, పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు నిండాయి. సత్యసాయి జిల్లాలో మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసాపురం, అడవిపల్లి రిజర్వాయర్లు నిండుతున్నాయి. అలాగే గాజుల దిన్నెకు నీరు చేరింది.

**చిత్తూరు సస్యశ్యామలం**

హంద్రీనీవా ఆయకట్టులో చిట్ట చివరి జిల్లా చిత్తూరు. చిత్తూరు జిల్లాలో 16 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నా, కేవలం 6 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోంది. మిగిలిన 10 లక్షల ఎకరాలకు సాగునీరుకై రైతులకు నీటి కొరతే ఉండదు. హంద్రీనీవా రెండో దశ పనులు పూర్తి చేసి జిల్లాలోని 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రభుత్వం ఇవ్వనుంది. చిత్తూరు జిల్లాలో సాగు అంతా బోర్లపైనే ఆధారపడి ఉంది. 565 కి.మీ. మేర ఉన్న పుంగనూరు, నీవా, తంబళ్లపల్లి, కుప్పం, చింతపర్తి, ఎల్లుట్ల, వాయల్పాడు, సదుం బ్రాంచ్ కాలువలతో 1,86,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది.

**పరమ సముద్రానికి కృష్ణా జలాలు**

గత నెల 17వ తేదీన కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతల నుంచి నీటిని విడుదల చేశారు. నాటి నుంచి హంద్రీనీవా కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మ 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి చేరింది. పరమ సముద్రంలో సిఎం చంద్రబాబు కృష్ణా జలాలకు హారతి ఇవ్వనున్నారు. తరలి వచ్చిన కృష్ణమ్మ కుప్పం నియోజకవర్గంలో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. జల హారతి కార్యక్రమం కోసం కుప్పం వెళుతున్న సిఎం వారి సంతోషాన్ని పంచుకోనున్నారు.

**కుప్పం బ్రాంచ్ కెనాల్**

215 క్యూసెక్కుల సామర్థ్యంతో 123 కి.మీ. పొడవున కుప్పం బ్రాంచ్ కెనాల్ నిర్మించారు. రూ.197 కోట్లతో కాలువ లైనింగ్ పనులు పూర్తి చేశారు. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 8 మండలాల్లో ఈ కాలువ వెళ్తుంది. ఈ కాలువ ద్వారా 4 లక్షల జనాభాకు తాగునీరు ఇవ్వడమే కాకుండా, 110 చెరువులు నింపడం ద్వారా 6,300 ఎకరాల స్థిరీకరణ జరుగుతుంది. ప్రభుత్వ చిత్తశుద్ధితో, సంకల్పంతో 40 టీఎంసీల నీటిని ఒక్క హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయలసీమ జిల్లాలు వినియోగించుకోనున్నాయి. చెరువులన్నీ నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. దీంతో సీమలో భూగర్భ జలాలు పెరగనున్నాయి. ఉద్యాన పంటల ఉత్పత్తులు పెంచేందుకు సాగునీటి సౌకర్యం ఎంతో దోహదం చేయనుంది. ఈ ప్రాంత రైతులు, ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరగనున్నాయి.

## సుగాలి ప్రీతి కేసు.. పవన్ పై ఆరోపణల నేపథ్యంలో జనసేన స్పందన

ఎన్నోసార్లు చెప్పారని పేర్కొంది. పవన్ ఒత్తిడి కారణంగానే నాటి వైసీపీ ప్రభుత్వం 2020 ఫిబ్రవరి 27న కేసును సీబీఐకి బదిలీ చేస్తూ జీవో జారీ చేసిందని వివరించింది. అయితే, జీవో ఇచ్చి చేతులు దులుపుకోవడం వల్లే సీబీఐ విచారణ ముందుకు సాగలేదని జనసేన ఆరోపించింది. అధికారంలోకి వచ్చాక కూడా పవన్ ఈ కేసును మర్చిపోలేదని, ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ప్రీతి తల్లిదండ్రులను క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారని తెలిపింది. విచారణ వేగవంతం చేయాలని హోంమంత్రి అనితకు సూచించారని, ఆమెను కలవమని బాధితులకు చెప్పారని పేర్కొంది. పవన్ చొరవతోనే ఈ కేసు ఇంతవరకైనా వచ్చిందని, అలాంటి వ్యక్తిని ఇప్పుడు ప్రశ్నించడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని జనసేన ఆవేదన వ్యక్తం చేసింది.

## రుషికొండ భవనాల వినియోగంపై ఏపీ ప్రభుత్వం దృష్టి

### సరైన విధంగా వినియోగించే మార్గాలపై అధ్యయనం చేసి సిఫార్సులు చేయాలని సూచన

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 29)**

రుషికొండలో గత ప్రభుత్వం నిర్మించిన భవనాలను ఏ విధంగా వినియోగించాలనే అంశంపై ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. భవనాల వినియోగంపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేశారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న భవనాలను సముచితంగా వినియోగించే మార్గాలను అన్వేషించి, తగిన సిఫార్సులు ప్రభుత్వానికి అందజేయాలని కమిటీకి సూచించారు.

# ప్రకృతి వ్యవసాయంపై ఇక్రిసాట్, టెరి నిపుణుల పర్యటన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)**


రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయంలోని పీఎండీఎస్, కాంపాక్ట్ బ్లాక్స్, ఏ-గ్రేడ్, ఏటీఎం మోడల్స్ వంటి ఉత్తమ నమూనాలను పరిశీలించేందుకు ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది సెమీ-అరిడ్ ట్రాపిక్స్ ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు శుక్రవారం జిల్లాలో పర్యటించారు. ఈ పర్యటన జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిని ఆధ్వర్యంలో జరిగింది. ఇక్రిసాట్ అనేది ఆసియా, ఆఫ్రికాలోని సెమీ-ఎరిడ్ ప్రాంతాల్లో ఆకలి, పేదరికం, పర్యావరణ క్షీణతను తగ్గించేందుకు డ్రైల్యాండ్ వ్యవసాయం, ఆహార వ్యవస్థలను మెరుగుపరచడంపై దృష్టి సారించే అంతర్జాతీయ సంస్థ. ఇక్రిసాట్ అనేది స్వతంత్ర, లాభాపేక్షలేని పరిశోధనా సంస్థ. ఇది ఎనర్జీ, పర్యావరణం, వాతావరణ మార్పు, సుస్థిర అభివృద్ధి రంగాల్లో వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేస్తుంది. పర్యటనలో భాగంగా నిపుణులు మద్దిపాడు మండలం దొడ్డవరం గ్రామానికి చెందిన రైతు సిహెచ్. రామాంజనేయులు రెండున్నర ఎకరాల్లో సాగుచేస్తున్న 20 రకాల పంటల వైవిధ్యతను పరిశీలించారు. అనంతరం చీమకుర్తి మండలం ఇలపవులూరు గ్రామానికి చెందిన పి రామాంజనేయులు అమలు చేస్తున్న ఏ-గ్రేడ్ మోడల్ కంది పంటను పరిశీలించారు. తరువాత సంతనూతలపాడు మండలం రుద్రవరం గ్రామానికి చెందిన రైతు సిహెచ్ మీనమ్మ 1.5 ఎకరాల్లో అమలు చేస్తున్న పీఎండీఎస్ నిమ్మ తోటను బృందం సందర్శించింది. కొత్తపట్నం మండలానికి చెందిన రైతు పిట్టు వెంకటేశ్వర్‌రెడ్డి ఒక ఎకరంలో అమలు చేస్తున్న ఏ గ్రేడ్ మోడల్ పొలాన్ని పరిశీలించారు. ఆయన వేరుశనగతో పాటు అంతరపంటలు సాగు చేస్తూ, అంతరపంటల వలన కలిగే ప్రయోజనాలు, ఆదాయాలను నిపుణులకు వివరించారు. కొత్తపట్నం గ్రామంలో మల్లేశ్వరి నడుపుతున్న ప్రకృతి వనరుల కేంద్రం (బయో రిసోర్స్ సెంటర్)ను కూడా నిపుణులు సందర్శించారు. అలాగే హెల్త్ అండ్ న్యూట్రిషన్ విభాగం గర్భిణీ స్త్రీలు, బాలింతల కోసం చూపుతున్న శ్రద్ధ, సేవలను వారు అభినందించారు. ఈ పర్యటనలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, ఇక్రిసాట్ బృందం లీడ్, డాక్టర్ హరి, కె సుధీన, టెరీ బృందం లీడ్, హరిబాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై సమావేశం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)**



జిల్లా స్థాయి ఆశ నోడల్ ఆఫీసర్స్ మీటింగ్‌లో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై కిల్కారి సేవలు పై సమీక్షా సమావేశం ట్రైనింగ్ శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఛాంబర్ నందు జరిగింది. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కిల్కారి కాల్ వల్ల ఉపయోగాలు వివరించారు. మన జిల్లా లో కిల్కారి కాల్ వచ్చినపుడు విని గర్భిణీలు, బాలింతలు సంఖ్య పెరగాలి అని చెప్పారు తద్వారా మన జిల్లాలో కిల్కారి రిసీవర్స్ సంఖ్య ఇంప్రూవ్ అవుతుంది. కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాం ను గర్భిణీలు, బాలింతలు కొరకు ప్రవేశం పెట్టటం జరిగింది. మాత శిశు మరణాలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం ఈ కిల్కారి కాల్ సర్వీస్ ని ప్రవేశం పెట్టటం జరిగింది. గర్భిణీ 4 వ నెల మొదలుకొని బిడ్డ వన్ ఇయర్ వరకు కిల్కారి కాల్ వస్తాయి. వాయిస్ కాల్స్ వారానికి ఒక సారి వస్తాయి 2 నిమిషాలు లోపు ఉంటుంది, తల్లీ బిడ్డ ల ఆరోగ్య క్షేమ సమాచారాన్ని అందచేస్తారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 911600103660 , ఈ కాల్ నెంబర్ ని గర్భిణీ మొబైల్ లో సేవ్ చేసుకున్నట్ల అయితే కాల్ వచ్చినపుడు ఎత్తి పూర్తిగా సమాచారాన్ని వినగలుగుతారు. ఒక వేళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలి అంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి చేసి వినవచ్చు. ఆశ నోడల్ ఆఫీసర్స్ అందరూ మీ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధి లో ఉన్న గర్భిణీలు, బాలింతలకు ఆశ, ఏఎన్ఎంల ద్వారా కిల్కారి గురించి అవగాహన కలిపించాలి, వాళ్ళ మొబైల్ లో కిల్కారి నంబర్స్ సేవ్ అయి ఉండాలి అప్పుడు మాత్రమే కాల్ వచ్చినపుడు ఎత్తి వినగలుగుతారు. ఈ కిల్కారి సేవలను గర్భిణీలు, బాలింతలు ఉపయోగించుకోవాలని కోరారు. జూలై నెలలో కిల్కారి రిసీవర్స్ లో బాగా పెర్ఫార్మెన్స్ చేసిన ఆశలకు బహుమతులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఎంఎం రాజేశ్వరి, కిల్కారి రీజినల్ ప్రోగ్రాం ఆఫీసర్ బి రాజు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# అక్రమ మద్యం ఆటోల్లో అమ్మకాలు



**ఊరూరా బెల్ట్ షాపులు...ఊరిస్తున్న మద్యం..!**
**హోటళ్ళ ముసుగులో హోరెత్తిస్తున్న కోటర్లు...!**
**మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు**

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 29)**
యర్రగొండపాలెం నియోజక వర్గంలో మద్యం అమ్మకాలు మూడు కోటర్లు, ఆరు బీరులు అన్నట్లుగా మద్యం మాత్రం విచ్చలవిడిగా ఆటోల ద్వారా సరఫరా చేస్తు ఇష్టారాజ్యంగా సాగిపోతుందనే చెప్పుకోవాలి. జి ల్లాలోనే చిట్టచివరి ప్రాంతమైనందున ప్రజలు (తరువాయి 4లో...)

# గుప్తనిధుల తవ్వకాలకు చెక్

**ముఠాను అరెస్టు చేసిన పోలీసులు**
**అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 29)**
ప్రకాశం జిల్లాలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన ఓ ముఠా పోలీసుల ఉచ్చు బారిన పడి అరెస్టైంది. రంగనాయక స్వామి ఆలయంలో పాత నిధులు ఉన్నాయన్న నమ్మకంతో అనధికారికంగా తవ్వకాలు జరిపిన వీరిని పట్టుకోవడంలో పోలీసులు విజయవంతమయ్యారు. నిందితులను అదుపులోకి తీసుకున్న తరువాత, అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీసులు స్పష్టం చేశారు.



**తవ్వకాల వెనుక దురాశ :** అరెస్టు అయిన గిడ్డ ఏడుకొండలు, కండే మధుబాబు, సుంకిసాల రీగాన్, పాలపర్తి రాజు, షేక్ పచ్చా వలి, వేముల ఏడుకొండలు అనే ఆరుగురు నిందితులు విలాస జీవితం గడపాలనే ఆశతో పాతబడ్డ దేవాలయాల్లో దాగి ఉన్న బంగారు నిధులను తవ్వి సంపద సంపా దించాలని యోచించారు. జల్సాలకు, మద్యం మత్తుకు మునిగిపోవడానికి డబ్బు కావాలని భావించిన వారు ముఠాగా ఏర్పడి, హనుమంతునిపాడు మండలంలోని నందనవనం పంచాయతీ పరిధిలోని మల్లప్పశెల అడవిలో గల రంగనాయక స్వామి ఆలయాన్ని ఎంచుకున్నారు. గత కొన్ని రోజులుగా రహస్యంగా తవ్వకాలు జరుపుతూ చివరకు పట్టుబడ్డారు.

**గ్రామస్థుల పై దాడి :** ఆగస్టు 22వ తేదీ తెల్లవారు జామున తవ్వకాలు జరుగుతున్న విషయం తెలిసిన పిర్యాదు దారుడు మరియు మరో వ్యక్తి అక్కడకు చేరుకొని వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆగ్రహంతో నిండిన నిందితులు గడ్డపారలు, చెలకపారలతో వారిపై దాడి చేసి ప్రాణహానికి పాల్పడ్డారు. అయితే అదృష్టవశాత్తూ వారు తప్పించుకొని గ్రామానికి చేరుకొని మరికొందరిని వెంట తెచ్చుకొని తిరిగి వచ్చేసరికి, నిందితులు పరారయ్యారు.

**సాంకేతిక ఆధారాలతో పట్టుకున్న పోలీసులు :** పిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు, జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కనిగిరి డీఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ పర్యవేక్షణలో కనిగిరి సిఐ ఖాజావలి, హనుమంతునిపాడు ఎస్ఐ మాధవరావు ఆధ్వర్యంలో విస్తృత దర్యాప్తు జరిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితుల కదలికలను గమనించి, ఆగస్టు 28వ తేదీ రాత్రి 10:40 గంటలకు కనిగిరిలోని సాధన హోటల్ వద్ద వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి టాటా ఏస్ వాహనం, మూడు ప్లాస్టిక్ బారెల్లు, రెండు గడ్డపారలు, రెండు చెలకపారలు స్వాధీనం చేసుకున్నారు. ఇంకా పరారీలో ఉన్న మరో నలుగురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

**పెరుగుతున్న అక్రమ తవ్వకాలు :** జిల్లాలో గుప్తనిధుల వేట గత కొంతకాలంగా పెరుగుతున్నట్లు పోలీసులు గుర్తిస్తున్నారు. మూఢనమ్మకాలతో కొందరు వ్యక్తులు పాత దేవాలయాలు, శ్మశానాలు, అడవుల్లో తవ్వకాలకు పాల్పడుతున్నారు. ఇవి కేవలం ఆస్తి నష్టం కలిగించడమే కాకుండా, సామాజిక శాంతిని కూడా భంగపరుస్తున్నాయి. చాలా సందర్భాల్లో వీటివల్ల పాత చారిత్రక నిర్మాణాలు ధ్వంసం కావడం, సాంస్కృతిక వారసత్వం కోల్పోవడం జరుగుతోంది.

**దేవాలయాల భద్రతపై ఆందోళన :** ప్రకటనలు, వదంతులు, అబద్ధపు పురాణాలు విని కొందరు గుప్తనిధుల కోసం తవ్వకాలకు దిగుతున్నారు. ముఖ్యంగా పాత దేవాలయాలు ఈ ముఠాల ప్రధాన లక్ష్యాలుగా మారుతున్నాయి. ప్రజలు భక్తితో పూజించే ఆలయాలుఇలా దొంగల (తరువాయి 4లో...)

# వినాయకుడి లడ్డు పాట రూ.30 లక్షలు

**కళసం పాట రూ.19.10 లక్షలు**
**పోటా పోటీగా వేలం పాటలో పాల్గొన్న భక్తులు**
**అయ్యలూరివారిపల్లిలో శుక్రవారం వేలం నిర్వహణ**
**అయ్యలూరివారిపల్లిలో రికార్డు స్థాయిలో వేలం పాటలు**



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 29)**
ఊరూర వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి గ్రామంలో వినాయకచవితి పండుగ అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. నిమజ్జనం రోజున లడ్డూ, కళసం వేలం పాటతో పాటు ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా సిఎస్‌పురం మండలం అయ్యలూరివారిపల్లిలో శుక్రవారం వినాయక నిమజ్జనానికి ముందుగా విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించి లడ్డూ, కళసం వేలం పాటలు నిర్వహించారు. గత ఏడాది రూ.10 లక్షల చొప్పున లడ్డు, కళసం లను దక్కించుకోగా ఈ ఏడాది బహుశా జిల్లాలోనే గరిష్టంగా వేలం పాటలో లడ్డును గ్రామానికి చెందిన బెంగుళూరులో రియల్టర్ అయిన పాలగుళ్ళ మోహన్‌రెడ్డి రూ.30,00,116లకు దక్కించుకున్నారు. వినాయక స్వామి కళసాన్ని ఆ గ్రామ సర్పంచ్ భారతి భర్త ముత్యాల నారాయణరెడ్డి రూ.19,10,000 లకు దక్కించుకున్నారు. అయ్యలూరివారిపల్లికి చెందిన పలువురు బెంగుళూరులో రియల్ ఎస్టేట్‌తో పాటు బిల్డర్లుగా కొనసాగుతున్నారు. ఈ వేలం పాట డబ్బులను వచ్చే ఏడాది వినాయకచవితికి ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. గ్రామస్థులకు ఖర్చు వివరాలను తెలియజేసి వినాయకచవితి పండుగను అంగరంగ వైభవంహంగా నిర్వహించడం ఆ గ్రామంలో ఆనవాయితీగా వస్తుంది.



# జాళ్లపాలెంలో పోలీసులు దాష్టికం

**- మహిళలపై పోలీసులు లాఠీ చార్జి - తుపాకితో సీఐ బెదిరింపులు**
**- మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ వైసీపీ సమస్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్**

**(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 29)**
కొండేపి చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులే చట్ట వ్యతిరేకులుగా మారి ప్రజలపై దాడులు చేస్తుంటే ఎవరి కి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ముఖ్యంగా మహిళలు తమకు రక్షణ లేదండూ ఆక్రోశిస్తున్నారని వైకాపా మాజి మంత్రి వర్యులు, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆరోపించారు. గురువారం నాడు కొండపి మండలంలోని పెదకండ్లగుంట పం చాయితీలోని జాళ్లపాలెం గ్రామంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు సురేష్ మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలు చిన్నవి అయిన అధికార కూటమి ప్రభుత్వానికి విధేయుడుగా ఉండేందుకు తమన అధికారాన్ని ఉపయోగించి కొండ పి సిఐ నాయకుల ప్రోత్సాహంతో ప్రజలపై దాడులు నిర్వహిస్తున్నాడన్నారు. కొండపి మండ లంలోని జాళ్లపాలెం గ్రామంలో ఉమ్మడి స్థలంలో గ్రామస్థులు చర్చించేందుకు రచ్చబండకౌ వేమ చెట్టును వేసుకున్నారని గత 5 సంవత్సరాల క్రింద రచ్చబండను కూడా నిర్మించుకొని గ్రామస్థులు వినియోగించుకుంటున్నారు. ఇరు వర్గాల వారు రచ్చబండ స్థలం మాదిమాది అం టూ వివాదంతో కోర్టును ఆశ్రయించుకోవడం జరిగిందన్నారు. ఆ వివాదం కోర్టులో ఉండగా నే అధికార కూటమి ప్రభుత్వం గ్రామ నాయకులు తమ బలం చాటుకోవడానికి బలవంతం గా అరుగును తొలగించాలని అన్ని విషయాన్ని పోలీసులు దృష్టికి వెళ్లారని గ్రామస్థులు తెలిపారన్నారు. కాని అదిష్టానంతో సిఐకి సూచించడంతో ఆ సమస్య తనది అయినట్లుగా నాయకుగగ మహరాని పొందడానికి పూనుకున్నాడన్నారు దీనికి బారీ ఈహామి రచించి జావారన్నారు. కాని అదిష్టానంతో సీఐకి సూచించడంతో ఆ సమస్య తనది అయినట్లుగా నాయకుల దగ్గర మహర్బాని పొందడానికి పూనుకున్నాడన్నారు. దీనికి బారీ ఊహాన్ని రచించి బారీ స్థాయిలో పోలీసులు మోహరింపచేసి సిబ్బంది దాదాపు 30 మందిని పోలీసు సర్కిల్ పరిదిల “ని ముగ్గురు ఎస్ఐలు, సిఐ మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో గ్రామానికి చేరుకోవడం జరిగిందన్నారు. గ్రామాన్ని చుట్టు నిర్బందించి గ్రామంలోకి రాకపోకలు నిలుపువేయించి రచ్చబండ, వేపచెట్టును తొలగించే కార్యక్రమం చేపట్టాడన్నారు. ముందుగా గ్రామంలో వి ద్యుత్ నిలుపువేయించి అరుగును తొలగించే క్రమంలో గ్రామంలోని మహిళలు ఆ విషయాన్ని గమనించి అడ్డుకోవడానికి ప్రయత్నించారన్నారు. అడ్డుకోవడానికి వచ్చిన వారానికి సిఐ మ హిళలను అని చూడకుండా వర్ణించలేని పదజాలంతో దూషించడమే కాకుండా వారిపై లాఠీచార్జి చేయడం జరిగిందన్నారు. లాఠీఛార్జిలో పలువురు మహిళలకు, పురుషులు తీవ్ర గాయాలు అయ్యాయని చికిత్స కోసం 108కి సమాచారం అందించడంతో 108 సిబ్బంది గ్రావ ఎంలో వస్తుండగా పోలీసులు వాహనాన్ని అడ్డుకున్నారన్నారు. గాయాలు పాలైన వారిని 108 వాహనంలోని ఎక్కనివ్వకుండా వారి నివాస గృహాలలోనే నిర్భదించి బయటకు రాకుండా త లుపులు వేయడం జరిగిందన్నారు. అనంతరం రచ్చబండను జేసిపి సహాయంతో తొలగించి చెట్టును వెళ్లతో సహా తీసి వేసి చదును చేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని పక్కతోవ పట్టించేందుకు సిఐ, ఎస్ఐ ముందస్తుగా ఆ గ్రామంలోని 11 మంది పై కేసులు పెట్టడం జగమనించి అడ్డుకోవడానికి ప్రయత్నంచన్నారు. అడ్డుకోవడానికి వచ్చిన వారానికి సేవి మ హిళలను అని చూడకుండా వర్ణించలేని పదజాలంతో దూషించడమే కాకుండా వారిపై లారి చార్జి చేయడం జరిగిందన్నారు. లాఠీ చార్జిలో పలువురు మహిళలకు, పురుషులు తీవ్ర గాయాలు అయ్యాయని చికిత్స కోసం 108కి సమాచారం అందించడంతో 108 సిబ్బంది గ్రావ ఎంలో వస్తుండగా పోలీసులు వాహనాన్ని అడ్డుకున్నారన్నారు. గాయాలు పాలైన వారిని 108 వాహనంలోని ఎక్కనివ్వకుండా వారి నివాస గృహాలలోనే నిర్భదించి బయటకు రాకుండా త లుపులు వేయడం జరిగిందన్నారు. అనంతరం రచ్చబండను జేసిపి సహాయంతో తొలగించి దె ట్టును వెళ్లతో సహా తీసి వేసి చదును (తరువాయి 4లో...)





# గడప గడపకు గ్యాస్ కనెక్షన్ తనిఖీ

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 29)**
గ్యాస్ సిలిండర్ ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం, ఆయిల్ కంపెనీ వారు గడప గడపలో ఉన్న గ్యాస్ కనెక్షన్ తనిఖీల నిమిత్తం గ్యాస్ ఏజెన్సీలను ఆదేశించినట్లు కరుణ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు వి సాయి రాజేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా మా ఏజెన్సీ పరిధిలో ఉన్న గ్యాస్ కనెక్షన్లను మా సిబ్బంది ప్రతి గ్రామం ప్రతి ఇల్లు తనిఖీ చేసి గడువు ముగిసిన పైపును ప్రభుత్వరంగ ఆయిల్ కంపెనీ వారిచే ధృవీకరించబడిన సురక్ష పైప్ ను స్పాట్ లో మార్చి ఆన్లైన్లో అప్డేట్ చేస్తారు. ఈ విధంగా తనిఖీ చేసి సురక్ష హోస్ పైప్ ను మార్చిన తర్వాత అయిదు సంవత్సరాల వరకు చెల్లుబాటు కాగలదు. అదేవిదంగా ఇప్పటివరకు ఆన్లైన్ చేసుకోని కస్టమర్స్ కి కూడా ఇంటి వద్దనే కేవైసీ అప్లోడ్ చేస్తారు. అదేవిధంగా ఒక్క సిలిండర్ మాత్రమే కలిగి రెండవ సిలిండర్ కావలసిన వారికి కూడా స్పాట్ లో రెండవ సిలిండర్ ను ఏర్పాటు చేస్తారు. ఈ క్యాంపెయిన్ ఒక్కసారి మాత్రమే ఉంటుందన్నారు. గ్యాస్ వినియోగదారులు ఆఫీస్ వద్దకు రానవసరం లేకుండా మీ ఇంటి వద్దనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నట్లు వారు తెలిపారు.

# వాసవీ స్కూల్లో తెలుగు భాష దినోత్సవం




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 29)**
మార్కాపురం పట్టణంలో వాసవి విద్యానికేతన్ నందు తెలుగు భాషా దినోత్యం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు, సంబరాలు అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంజిత్, ఇంచార్జి, ఉపాధ్యాయ బృందం, మరియు. విధ్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంను ఉద్దేశించి కళాశాల డైరెక్టర్ రంగయ్య మాట్లాడుతు తెలుగు భాష మన కవులు మనకు ఇచ్చిన వరం, తెలుగు భాషా మాట్లాడు తున్నాం అంటే అదృష్టం అని దేశ భాషలందు తెలుగు లెస్స అని కొనియాడారు. తెలుగు ఉపాధ్యాయ బృందం కూడా పాల్గోని అందులో కాశయ్య గారు తెలుగు ప్రాచీన భాష అని నన్నయ్య ఆది కవి అని, తెలుగు అమ్మ భాష్ అని వివరించారు కల్పన, సౌజన్య మేడు కూడ పాల్గోని తల్లి భాషను కాపాడు కోవాలి అంతరించి పోతున్న తెలుగును రక్షించుకోవాలి అని కానియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష, గోప్పులన గురించి చిన్నారులకు వివరించారు, అనంతరం స్కిట్లు , డాన్సులు, పద్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అందరు పాల్గోని జయక్రమం చేసినా కె. రంగయ్య అందరికి ధన్యవాదాలు తెలిపారు.

# పెద్దారవీడు ఎస్ఐని సన్మానించిన వైసీపీ నాయకులు




**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 29)**
ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సాంబశివరావుని పెద్దారవీడు మండల వైఎస్ఆర్సిపి నాయకులు కలసి దుశ్శాలువాతో సన్మానించారు. అనంతరం వాళ్లతో మాట్లాడుతూ మీ గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు వెన్నా శివ కృష్ణారెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కేశయ్య గౌడ్, నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు గుర్రం ముత్యాలయ్య యాదవ్, మండల యువ నాయకులు ఏర్వ శేష సేనారెడ్డి, మండల వైస్ కన్వీనర్, జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీ తోకల ఆవులయ్య యాదవ్, వైస్ ఎంపీపీలు గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పోటు గంగయ్య యాదవ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, రేగుమాని పల్లి సర్పంచ్ పాలగిరి వెంకట రామాంజిరెడ్డి, సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు, సుంకేసుల సర్పంచ్ గుడ్డెపోగు రమేష్, సానికవరం సర్పంచ్ మూల రమణారెడ్డి, కంభంపాడు సర్పంచ్ బెజవాడ ఆదాం, ఎంపీటీసీలు, గొట్టం గోపాల్‌రెడ్డి, నాయకులు షేక్ జైలునుర్దిన్, అల్లు వెంకటేశ్వరరెడ్డి, పుల్లారెడ్డి, వెంకటరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, యువ నాయకులు అల్లు బాలరామిరెడ్డి, మారాంరెడ్డి శివారెడ్డి, సింగారెడ్డి శివారెడ్డి, కొల్లి వెంకటేశ్వర్లు, తదితరులు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ మద్యం ఆటోల్లో అమ్మకాలు



గొంతు తడుపుకునేందుకు తాగడానికి గుక్కెడు మంచి నీళ్లు దొరుకుతుందో లేదో దేవుడికి ఎరుక కాని ఎర్రగొండపాలెం నియోజకవర్గం చుట్టూ ఉన్న పల్లెల్లో ఘాటైన మద్యం మాత్రం దొరుకుతుందని చెప్పవచ్చు ఎర్రగొండపాలెం పుల్లలచెరువు త్రిపురాంతకం దోర్నాల పెద్దారవీడు మండలాల్లోని అన్నిగ్రామాల్లో బారీగా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఎర్రగొండపాలెం పట్టణం మొదలుకోని పుల్లచెరువు మండలంలో ప్రత్యేకంగా ఒక ఆటో ఏర్పాటుచేసి పక్కన ఉన్న పల్లెల్లోకి బెల్టుషాపులకు కూల్డ్రింక్స్ షాపులకు హోటల్లకు బాడుగలు పెట్టి అక్రమమద్యం అమ్ముతున్నారు. ఏ గ్రామంలో కి వెళ్ళిన మద్యం మాత్రం అందుబాటులో ఉంటుంది. కూటమి ప్రభుత్వ పాలనలో మద్యం అమ్మకాలు ప్రయివేటుకు ఇచ్చేయడంతో ఎనీటైమ్ మందు ఎక్కడపడితే అక్కడ దొరుకుతుందని కచ్చితంగా చెప్పవచ్చు. ఇదే అదును చూసుకోని కొందరు మద్యం వ్యాపారంలో ఆరితేరిన వ్యాపారులు నిబంధనలకు పాతరేస్తూ దర్జాగా వ్యాపారాన్ని సాగిస్తున్నారు పలువురు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది. అసలే ఈ ప్రాంతాలు వలస ప్రాంతాలు కానీ కొందరు యువత మద్యానికి బానిసలై ఇంట్లో కుటుంబం గడవక ఉదయం మొదలుకోని సాయంత్రం వరకు కూలి చేసుకుంటే ఆ వచ్చిన కూలీ కాస్త మందు పాలైపాయే అంటూ కొందరు మహిళలు బోరు బోరు మంటూ విలపిస్తున్నారు. యువత మొదలుకోని పండు ముసలి వారు వరకు మందు తాగడంతో మద్యం విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. కొత్త మద్యం పాలసీ అందుబాటులోకి వచ్చిన తర్వాత మద్యం వ్యాపారాలు జోరందుకున్నాయి. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండడంతో మరింతగా ఈ వ్యాపారం పెరిగే పరిస్థితి నెలకుందని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ మాత్రమే మద్యం అమ్మకాలు జరగాలి. కొన్ని చోట్ల అడిగేది ఎవరు అడ్డుకునేది ఎవరు అనే విధంగా రాత్రి నిబంధనలను నీరుకారుస్తూ టయంకాని టయంలో కూడా లైసెన్స్ షాపులు తెరిచేవుంటున్నాయని విస్వసనీయ సమాచారం. దీనికితోడు పుల్లలచెరువు మండలంలో ఆయా షాపులకు అనుసంధానంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల ద్వారా యథేచ్ఛగా 24 గంటలూ అమ్మకాలు సాగిస్తూ వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు లేక పోలేదు. సమయం మించిపోయిన తర్వాత ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ఎనీ టైం మందును అందుబాటులో ఉంచుతున్నట్టు సమాచారం. పర్మిట్ రూములు లేకపోయినా సిట్టింగ్‌లు పెట్టి విక్రయాలు జరుపుతున్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. విచ్చలవిడిగా వ్యాపారాలు జరుపుతున్నా పట్టించుకునే నాధులే లేరని ప్రజలు విమర్శస్తున్నారు. లైసెన్స్ షాపులకు వెనుక భాగంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి షాపులు మూసిన తరువాత కూడా మద్యం విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ మామూళ్ల మత్తులో పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యాపారులు కొన్ని చోట్ల పల్లెల్లో చిరు వ్యాపారం అంటూ అడ్డం పెట్టుకోని ధనమ ధ్యేయంగా అనుకోని ప్రజలు ఏమైపోతే మాకెందుకు అన్నట్లు వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం సాగిస్తున్నారు. కొన్ని మండలాల్లో అధికార పార్టీ నేతలు సిండ్ కేట్లకు నాయకత్వం వహిస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఫలితమే మందు వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతుందని ఈ అక్రమ మద్యాన్ని ఆపే నాదుడు లేడా అంటూ ప్రజలు ప్రభుత్వం పై పెదవిరుస్తున్నారు. అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడంతో రూ. కోట్లలో వ్యాపారం జరుగుతుందనే విమర్శలు బహిరంగంగాను వినిపిస్తున్నాయి. దీంతో రూ. లక్షల్లో సొమ్ములు చేతులు మారుతుండడంతో అధికారులు పట్టన్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఎర్రగొంపాలెంలో అయితే అధిక ధరలకు అమ్మకాలు రాత్రి పగలు తేడా లేకుండా 24 గంటలూ విక్రయాలు జరుపుతున్న సిండికేట్ దారులు ప్రభుత్వం నిర్దేశించిన ఎంఆర్‌పి ధరలను మించి కొన్ని చోట్ల అమ్మకాలు జరుపుతున్నారు. నేరుగా షాపుల్లో కాకుండా బెల్ట్ ద్వారా అమ్మిస్తూ సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. క్వార్టర్‌పై రూ.20 నుంచి 30 ఇంకా కొంతమంది బ్రోకర్లను పెట్టి ప్రభుత్వ రేటుకన్న అదనంగా 50 వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి. ఇలా జిల్లాలో పలు ప్రాంతాల్లో ఇష్టానుసారంగా వ్యాపారాలు సాగుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. బెల్ట్ షాపుల్లో జోరుగా విక్రయాలు జరుగుతున్నా సంబంధిత ఆబ్కారీ శాఖ అధికారులు పట్టీ పట్టనట్లే వదిలేస్తున్నారు. లైసెన్సులు కలిగిన షాపులకు అనుబంధంగా వందల సంఖ్యలో బెల్ట్ షాపులు జోరుగా నడుపుతున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో పలు చోట్ల ఇవి కొనసాగుతున్నాయి. దీంతో ఒత్తిళ్ల నడుమ వాటిని తొలగించేందుకు అధికారులు వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం. మరోవైపు కొందరు ఎక్సైజ్ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా ఉన్నతాదికారులు స్పందించి గాడి తప్పిన అక్రమద్యం ఆగడాలను గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# గుప్తనిధుల తవ్వకాలకు చెక్

చేతుల్లో అగౌరవం చెందుతున్నాయి. దేవాలయాల వద్ద రక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని పోలీసులు సూచిస్తున్నారు.
**పోలీసుల హెచ్చరిక :** ఈ ఆపరేషన్‌లో విజయవంతమైన అధికారులను, సిబ్బందిని జిల్లా పోలీసు అధికారి ఏ ఆర్ దామోదర్ అభినందిస్తూ, భవిష్యత్తులో ఇటువంటి అక్రమ తవ్వకాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామస్థులు కూడా ఇలాంటి అనుమానాస్పద కదలికలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# జాళ్లపాలెంలో పోలీసులు దాష్టికం

చేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని పక్కతోవ పట్టించేందుకు సిఐ, ఎస్ఐలు ముందస్తుగా ఆ గ్రామంలోని 11 మందిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహించి మంత్రి స్వామి సమాదానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత దాష్టికం నిర్వహించిన పోలీసులు ప్రజలకు రక్షకులా భక్షకులా అని పోలీసులు ఏదో రోజు సమాధానం చెప్పక తప్పదని ఆక్రోశం వ్యక్తం చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో రాష్ట్ర నాయకులు డాకా పిచ్చిరెడ్డి, మండల కన్వీనర్ బచ్చుట కోటేశ్వ రరావు, నాయకులు భువనగిరి సత్యనారాయణ, మండల మాలకొండయ్య, వేముల రమేష్, మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండలంలోని నాయకులు, గ్రామా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్దిపాడులో పర్యటించిన జేసీ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)**
శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మద్దిపాడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. తొలుత జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ మద్దిపాడు మండలం సీతారామపురం గ్రామాన్ని సందర్శించి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేశారు. కాలుష్యం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని బంక్ యజమానులకు తెలియజేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా ట్యాంకుల్లో నిల్వ ఉంచిన పెట్రోల్, డీజిల్ నాణ్యతా ప్రమాణాలను పరిశీలించడం జరిగింది. పెట్రోల్ బంక్ లో గాలి, నీరు, బాత్ రూమ్ తదితర ఏర్పాట్లును పరిశీలించడం జరిగింది. అనంతరం మద్దిపాడు మండల కేంద్రంలో గల రేషన్ షాప్ ను సందర్శించి రేషన్ స్టాక్ రిజిస్టర్స్ ను బియ్యం నాణ్యతను, స్టాక్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయడంలో భాగంగా పిన్నిటి నారాయణమ్మ (79 సంవత్సరాలు) ఇంటికి జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ వెళ్లి రేషన్ ను అందచేయడం జరిగింది. అనంతరం జాయింట్ కలెక్టర్ వెల్లంపల్లి గ్రామంలో పర్యటించి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి తో కలసి నందిని ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఎరువులు, పురుగు మందుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువులు అమ్మే విధానంను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నకిలీ ఎరువులు, పురుగు మందులు పై ప్రత్యేక నిఘా పెట్టాలని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఎరువులను అధిక ధరలకు అమ్మే వారిపై, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ చేసేవారిపై కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఎరువులు, పురమందుల నిల్వలను తెలియజేస్తూ రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఎరువుల దుకాణం దారులకు సూచించారు. అనంతరం జెఎంఆర్ సినిమా దియేటర్ ను తనిఖీ చేసి ప్రేక్షకులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాసరావు, మండల అధికారులు పాల్గొన్నారు.







# సోలార్ క్రాప్ డ్రైయర్లతో ఉద్యాన రైతులకు రెట్టింపు లాభాలు

## ఉద్యానశాఖ ఇన్‌ఛార్జి అధికారి ధనలక్ష్మి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 29)**
ఉద్యాన పంటలను పండించే రైతులకు సోలార్ క్రాప్ డ్రైయర్లు 40 శాతం రాయితీతో అందుబాటులో ఉన్నాయని పొదిలి ఉద్యాన శాఖ అధికారి ధనలక్ష్మి తెలిపారు. హార్టికల్చర్ పంటలు అయిన పండ్లు, కూరగాయలు, పూలు, మసాలా పంటలు త్వరగా పాడైపోయే స్వభావం కలిగి ఉండటంతో, సహజ ఎండలో ఆరబెట్టే సమయంలో నాణ్యత తగ్గిపోవడం, పురుగులు, పక్షులు, ధూళి కారణంగా రైతులు నష్టపోతున్నారని ఆమె పేర్కొన్నారు. వర్షాకాలంలో ఎండ లేకపోవడం వల్ల నిల్వ సమస్యలు మరింత ఎక్కువవుతున్నాయని వివరించారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం సోలార్ క్రాప్ డ్రైయర్ అని ఆమె స్పష్టం చేశారు. చిన్న, మధ్యస్థ, పెద్ద స్థాయిలలో లభ్యమయ్యే ఈ డ్రైయర్ల ద్వారా పండ్లు, కూరగాయలు, మసాలాలు, పూలు, ఔషధ మొక్కలను నాణ్యత కోల్పోకుండా ఆరబెట్టి విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి మంచి ధరలకు విక్రయించవచ్చన్నారు. సాంప్రదాయ పద్ధతితో పోలిస్తే సోలార్ క్రాప్ డ్రైయర్ వాడితే 20 నుండి 30 శాతం వరకు పంటల కోత అనంతరం జరిగే నష్టాలు తగ్గి, రైతులకు 15 నుండి 25 శాతం అదనపు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం రైతులు తమ పరిధిలోని రైతు సేవ కేంద్ర సిబ్బందిని లేదా ఉద్యానవన శాఖ అధికారిని సంప్రదించాలని ఆమె సూచించారు.

# ఏవోగా జాఫర్ అలీబేగ్‌కు పదోన్నతి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 29)**
పెద్దారవీడు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మీర్జా జాఫర్ అలీబేగ్ కు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో)గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ నుండి జాఫర్ అలీబేగ్ పదోన్నతి పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా (గెజిటెడ్ హోదా) పదోన్నతి పొందిన జాఫర్ అలీబేగ్ కు పలువురు అధికారులు అభినందనలు తెలిపారు.

# కరేడు ఉద్యమంలో గిరిజనులను వేధిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి



**జాతీయ ఎస్టీ కమిషన్**
**జాతీయ ఎస్టీ కమిషన్‌లో ఫిర్యాదు చేసిన ఉలవపాడు యానాది గిరిజన మహిళలు**
**15 రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించిన జాతీయ ఎస్టీ కమిషన్**
**అంతవరకు భూసేకరణ ప్రక్రియను వాయిదా వేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు**
**బాధిత గిరిజన కాలనీలలో నేనే స్వయంగా పర్యటిస్తానని, అంత వరకు పోలీసులు చర్యలు తీసుకోవద్దని**
**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ హెచ్చరిక**

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 29)**

కరేడు భూ సేకరణ ఉద్యమ నాయకులు, బాధిత గిరిజన మహిళలు శుక్రవారం, హైదరాబాదులోని రాజ్ భవన్ పక్కన ఉన్న దిల్ కుషా గెస్ట్ హౌస్‌లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గిరిజన మహిళలు ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ చేపట్టారు.కరేడు భూ సేకరణ వ్యతిరేక ఉద్యమం ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో జులై 25న కరేడు రామకృష్ణాపురంలోని ముగ్గురు గిరిజన మహిళలను ఉలవపాడు మండల పోలీసులు అక్రమంగా, అర్ధరాత్రి అరెస్టు చేసి పోలీసు కస్టడీలో ఉంచిన విషయం పై నేషనల్ ఎస్టీ కమిషన్ కు బాధిత గిరిజన మహిళలు ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. ఈ విచారణలో బాధిత గిరిజన మహిళలు మాణికల శిరీష, మాణికల సుజాత, మల్లవరపు లలిత. ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు రమావత్ శ్రీరాం నాయక్, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ లు కరేడు రామకృష్ణపురం గిరిజన మహిళలను తీసుకొని హాజరయ్యారు. ఈ విచారణలో పోలీసులు తరఫున కందుకూరు డిఎస్పీ బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల వద్ద గిరిజన మహిళలు తమ వాంగ్మూలాన్ని ఇచ్చారు. వారు మాట్లాడుతూ భూసేకరణ వ్యతిరేక ఉద్యమంలో గ్రామ గిరిజన కట్టుబాట్ల ప్రకారం రామకృష్ణాపురంలో గిరిజనులందరు నడుచుకోవాలని తీర్మానాన్ని చేసుకున్నట్లు వివరించారు. ఇండో సోల్ కంపెనీకి తమ భూములు,ఇండ్లు ఇస్తే చాలా నష్టపోతామని తమకు నిలవడానికి నీడ కూడా ఉండదని, ఇప్పుడున్న వృత్తి పోయి, అప్పుల పాలు అవుతామని, అందుకే ఒక ప్రైవేటు కంపెనీకి తమ భూములు, ఇండ్లు ఇచ్చేది లేదని తీర్మానించుకున్నామని తెలిపారు.ప్రైవేటు కంపెనీకి అనుకూలంగా ఉన్న శేషమ్మ తో మాట్లాడుతుండగా ఘర్షణ జరిగిందని తెలిపారు.గిరిజనుల మధ్య జరిగిన ఈ చిన్న ఘర్షణను సాకుగా చూపి భూములు,స్థలాలు ఇవ్వలేదనే కక్షతో పోలీసులు గిరిజన మహిళలపై అధికార పార్టీ ఒత్తిడితో 307 సెక్షన్ క్రింద మర్డర్ కేసును అక్రమంగా పెట్టారని బోరున విలిపించారు. పోలీసుల వేధింపులకు వ్యతిరేకంగావ్యతిరేకంగా జులై 26న ఉలవపాడు పోలీస్ స్టేషన్ వద్ద 500 మందితో బైఠాయింపు చేస్తే 307 హత్య కేసును ఘర్షణ కేసు సెక్షన్ 326ను నమోదు చేసి జైలుకు పంపారని తెలిపారు. ఉలవపాడు పోలీసులు స్థానిక శాసనసభ్యుల ఒత్తిడితో గిరిజన మహిళలపై తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇండో సోల్ కంపెనీకి మేము భూములు, ఇండ్లు ఇవ్వము అని చెప్పడం వల్లనే అనేక కేసులు నమోదు చేసి చిత్రహింసలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆ రోజు నుండి నేటి వరకు గ్రామంలో నలుగురు తిరగకుండా, ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడకుండా 144 సెక్షన్, 30వ యాక్ట్ ను ప్రయోగించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. మహిళలను కూడా కనికరం లేకుండా తమను 25వ తేదీ అర్ధరాత్రి నుండి రోజంతా పోలీసు కస్టడీలో ఉంచారని పేర్కొన్నారు. కరేడులోని గ్రామ రెవెన్యూ భూమి 8438 ఎకరాలు విశ్వేశ్వర రెడ్డి కంపెనీ అయిన ఇందోసోల్ కంపెనీకి అప్పనంగా కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామ ప్రజలు చేస్తున్న ఆందోళనలను అడ్డుకుంటూ, మరోవైపు ప్రజలు ఇంటి దగ్గర లేని సమయం చూసుకొని సచివాలయం,రెవెన్యూ అధికారులు ఇంటింటా సర్వే పేరుతో అమాయక గిరిజనులు, దళితుల నుండి బ్యాంక్ అకౌంట్ లు,ఆధార్ కార్డులు బలవంతంగా తీసుకుని, మీరు మీ సర్టిఫికెట్లను ఇవ్వకుంటే కేసులు పెట్టి జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. బాధిత గిరిజన మహిళలు గిరిజన సంఘం నాయకులు చెప్పిన దంతా విన్న కమిషన్ సభ్యులు స్పందిస్తూ ఒక ప్రైవేటు సోలార్ కంపెనీకి ఎన్ని వేల ఎకరాల భూములు ఎందుకు అవసరమవుతాయి. అక్కడ మార్కెట్ రేటు అనుగుణంగా భూములకు నష్టపరిహారం చెల్లించడం, గిరిజన రైతుల అంగీకారం వంటి అంశాలకు క్లారిటీ చేయకుండా గిరిజనులపై పోలీసులు వేధింపులు ఎలా చేస్తారని హాజరైన డిఎస్పీ గారిని నిలదీశారు. ఈ విచారణకు జిల్లా ఎస్పీని రమ్మన్నాము ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఇండో సోలార్ కంపెనీకి చేస్తున్న భూసేకరణ, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పోలీసుల వ్యవహరిస్తున్న తీరు మొత్తం అంశాలపై 15 రోజుల్లోపు సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతవరకు గిరిజనుల పై పెట్టిన కేసులపై చర్యలు తీసుకోకూడదని పోలీసు అధికారులను హెచ్చరించారు. ఈ విచారణలో నెల్లూరు జిల్లా గిరిజన సంఘం నాయకులు చేవూరి రాంబాబు రాచూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వాడుక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)**

గ్రాంధికభాష పదబంధాలలో చిక్కుకున్న తెలుగు భాషను వాడుక భాషగా తీర్చిదిద్దిన వాడుకభాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు అని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషాదినోత్సవాన్ని ప్రకాశం జిల్లా రచయితల సంఘం ఆద్వర్యంలో నిర్వహించారు. రంగారాయుడు చెరువు వద్ద ఉన్న తెలుగుతల్లి, అన్నమయ్య, శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాలకు పూలమాలలు వేసి నీరాజనాలు సమర్పించారు. పండితులకు మాత్రమే పరిమితమైన భాషను పామరుల చెంత చేర్చాలనే ఉద్దేశంతో భాషోద్యమానికి శ్రీకారం చుట్టి తెలుగును వాడుక భాషగా అమలుపరిచిన ధీశాలి గిడుగు పిడుగు అని అన్నారు. ఈ సందర్భంగా మూడు విగ్రహాలు ఏర్పాటు చేసిన లలిత కళా అకాడమి అధ్యక్షులు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావును సత్కరించారు. కార్యక్రమంలో రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, సభ్యులు కె.ఎస్.విప్రసాద్, సయ్యద్ ఇస్మాయిల్, ఆంధ్రపద్య సారస్వత పరిషత్ అధ్యక్షులు పింగళి పూర్ణచంద్రరావు, వినియోగదారుల సంఘం జిల్లా సభ్యులు ఏనుగుల సురేష్, సంస్కార భారతి జిల్లా కన్వీనర్ కత్తి రంగమన్నార్, నేచర్ సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్, కవులు, రచయితలు, భాషాభిమానులు, బుచ్చేశ్వరరావు, కరవది సుబ్బారావు, ఓరుగంటి ప్రసాద్, బి.ఎస్.ఎన్.ఎల్. శ్రీనివాసరావు, మువ్వా నాగేశ్వరరావు, యోబు, ఆళ్ళ భాస్కరరెడ్డి, ఆర్‌టిఓ ఆఫీసు శ్రీను, గుర్రం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వ్యవహారిక భాషా పితా మహుడు రామ్మూర్తి జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 29)**

వ్యవహారిక భాష పితామహుడు గా, రచయితగా, చరిత్రకారుడుగా, సంఘసంస్కర్తగా, రావు బహుదూర్ బిరుదాంకితుడుగా సవర భాష కోవిదుడుగా పేరు ప్రఖ్యాతులు పొందిన గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు మండలంలోని జగన్నాధపురం గ్రామంలో ఉన్న మండల ప్రాథమికపాఠశాలప్రధానోపాధ్యాయుడు కసెట్టి వెంకట జగన్ బాబు ఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు. ముందుగా రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనతోపాటుతో పాటు విద్యార్థులు కూడ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి శ్రీకాకుళం జిల్లా, పర్వతాలపేటలో వీర్రాజు, వెంకటమ్మలకు జన్మించాడు. ఈయన చిన్నతనంలోనే తండ్రి వీరరాజు మరణించడం జరిగింది. రామ్మూర్తిగారి విద్యాభ్యాసమంతా మేనమామగా ఇంట్లోనే కొనసాగింది. ఈయన విద్యాభ్యాస సమయంలో ముఖలింగదేవాలయం శాసనాలను స్వయంగా చదివి అర్థం చేసుకునేవాడు. దీంతో ఆయన రచయితగా, చరిత్రకారుడిగా, సంఘసంస్కర్తగా, వాడుక భాష ఉద్యమకర్తగా, సవర భాషకు కొత్త లిపిని సమకూర్చడం జరిగింది. దీంతో ఆయనకు 1912-13 లో ఫైనల్ బోర్డు తెలుగు వ్యాస పరీక్ష ను, వ్యవహారిక భాషలో కూడాఅనువాదించడానికిఅవకాశం కల్పించింది. దీంతో 1913లో ఆనాటిబ్రిటిష్ప్రభుత్వం రావుబహు దూర్బిరుదిచ్చి గౌరవించారు. ఇంగ్లీష్లో సవర భాష వ్యాకరణాన్ని,సవర ఇంగ్లీష్ కోశాన్ని తయారు చేయడం జరిగింది. 1919లో ఈయన గ్రాంధిక వాదులఆక్షేపణలనుతిప్పికొట్టాలని తెలుగు మాసపత్రికను, 1936 లో ప్రతిభఅనేమాసపత్రికనుప్రారంభించారు. 1919 వ సంవత్సరంలోనే కందుకూరి వీరేశలింగం పంతులు అధ్యక్షుడి గాను, ఈయన కార్యదర్శి గాను వర్తమాన ఆంధ్రభాషప్రవర్తక సమాజం ఏర్పడిందన్నారు. దీంతో ఆయనకు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి కళాప్రపూర్ణ బిరుదు దక్కింది. అంతేకాకయ్యను వ్యవహారికభాషా పితామహుడిగాను పేరుపొందాడు. ఈయన 1940లో మరణించాడు. ఈయన జన్మదినాన్ని ప్రతిఏటా ఆగస్టు 29న జరుపుకుంటాంఅని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఎం అనూష, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని భాషలందు తెలుగు భాష లెస్స



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 29)**

అన్ని భాషలందు తెలుగు భాష లెస్స, తెలుగు భాషను బతకనిద్దాం, గౌరవిద్దామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గిడుగు రామమూర్తి జన్మదినం, తెలుగు భాష దినోత్సవం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగింది. గిడుగు రామమూర్తి చిత్రపటానికి కలెక్టర్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. వ్యవహారిక తెలుగు భాష మరింత వినియోగంలోకి తీసుకురావాలని ఉద్యమం చేసిన గొప్ప చారిత్రాత్మక వ్యక్తి రామమూర్తి అని కలెక్టర్ ప్రశంసించారు. సవరం సామాజిక వర్గానికి లిపి సృష్టికర్త ఆయనేనని వివరించారు. 1863 లో జన్మించిన ఆయన విద్యను అభ్యసించే సమయంలో గ్రాంథికం ఏలుబడిలో ఉందన్నారు. దాన్ని వ్యతిరేకిస్తూ 17 ఏళ్ల వయసు నుంచి తెలుగు భాష కోసం ఉద్యమించిన గొప్ప ఉద్యమకారుడని వర్ణించారు. తెలుగు భాషను వ్యవహారిక భాషగా మార్చాలని ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. ఆయన కీర్తిని నేడు మననం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. తెలుగు భాషలో పద్య శాసనాలు ప్రారంభమయ్యింది. బాపట్ల జిల్లాలోని అద్దంకి పట్టణంలో నుండే నని ఆయన చెప్పారు. తెలుగు భాషకు బాపట్ల జిల్లా పుట్టినిల్లు అని వివరించారు. తెలుగు భాష కోసం గిడుగు రామమూర్తి చేసిన త్యాగాలు మరువలేనివని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ అన్నారు. గ్రాంధిక భాష లోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని ఆంక్షలు ఉన్న సమయంలో తెలుగు భాష కోసం రామమూర్తి గొప్ప ఉద్యమాలు చేసిన పోరాట యోధుడు అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలుగు భాష అభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. 17 సంవత్సరాలకే తెలుగు ఉపాధ్యాయుడిగా సేవలందించడం ఆయన ప్రజ్ఞకు తార్కాణం అన్నారు. తెలుగు వ్యవహారిక భాష లోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని చేపట్టిన ఉద్యమాలను ఆయన గుర్తు చేశారు. తెలుగు భాషకు వెలుగు లాంటి వ్యక్తి గిడుగు రామమూర్తి అని బెటర్ ఫర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు తెలిపారు. అందరికీ అర్థమయ్యే తెలుగు భాష లిపి అందుబాటులోకి రావాలని ఎంతో కృషి చేశారన్నారు. వ్యవహారిక భాష పితామహుడిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. తెలుగు భాషకు లిపి, తెలుగు పద్యం జన్మించిన స్థలం బాపట్ల జిల్లాలోని ఉండడం గొప్ప విషయం అన్నారు. తెలుగు పద్యం అద్దంకిలోని పుట్టిందని బాపట్ల జిల్లా తెలుగు భాష పుట్టినిల్లు అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మల్లికార్జున రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మాతృభాష తెలుగు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ**





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)**

మాతృభాష తెలుగు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు. గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్లో ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టరుతో పాటు డిఆర్ఓ బి చిన ఓబులేసు, ఇతర అధికారులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియచెప్పిన మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి అని కొనియాడారు. ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అధికారిక కార్యక్రమాలలోనూ, ఉత్తర ప్రత్యుత్తరాలలోనూ తెలుగు భాషకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన చెప్పారు. తెలుగు భాషలోని మాధుర్యాన్ని ప్రతి ఒక్కరూ ఆస్వాదించాలని ఆయన పిలుపునిచ్చారు. తాను సివిల్స్ పరీక్షలు సైతం తెలుగులోనే రాసిన విషయాన్ని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రవి, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నవోదయలో నేటితో గడువు ముగింపు

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు,ఆగస్టు 29)**

2026- 27 విద్యాసంవత్సరానికి సంబంధించి మండలంలోని కలజువ్వల పాడు జవహర్ నవోదయలో ఆరో తరగతి ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు పొరపాటును సవరించుకునేనందుకు నేడు చివరి తేదీ అని ప్రిన్సిపల్ బ్రహ్మానందరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నమోదులో విద్యార్థులు ఏమైనా పొరపాట్లు చేసి ఉంటే నేటి సాయంత్రం వరకు సవరించుకోవచ్చని ఆయన తెలిపారు.ఆరో తరగతిలో ప్రవేశానికి పశ్చిమ ప్రకాశంలోని 27 మండలాల నుంచి 7114 మంది విద్యార్థులు అప్లై చేసుకున్నట్లు ప్రిన్సిపల్ చెప్పారు. వీరిలో 3539 మంది బాలికలు కాగా 3574 మంది బాలురు.. అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. కాగా శుక్రవారం క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మార్కాపురం డిగ్రీ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ నాసరయ్య హాజరై విద్యార్థులకు హాకీ ఆటగాడు మేజర్ ధ్యాన్ చంద్ జీవిత చరిత్ర గురించి వివరించారు. విద్యార్థుల్లో క్రీడలు పట్ల ఆసక్తి తగ్గిపోతుందని చదువులో సిద్ధ పెంచాలంటే విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. నాసరయ్యను నవోదయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్విస్ కళాశాలలో ఉత్సాహంగా జాతీయ క్రీడా దినోత్సవం

### క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

### ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)

హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురసరించుకొని ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్ బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతకు కళాశాల యాజమాన్యం ప్రోత్సాహకాలు అందజేసింది. ఈ సందర్భంగా కళాశాలలోని క్రీడాకారులు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులంతా ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేశారు. దేశంలోని ఎంతోమంది క్రీడాకారులకి ధ్యాన్ చంద్ స్ఫూర్తి అని ఆయన్ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని దేశానికి పతకాలు సాధించేంత ఎత్తుకు ఎదగాలని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి గారు అన్నారు. క్విస్ విద్యాసంస్థల్లో క్రీడలకు ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని, ఎంతోమంది విద్యార్థులు క్రీడల్లో రానిస్తున్నారని క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాలేజి యాజమాన్యం గిడుగు వెంకట రామ్మూర్తి గారికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఫిజికల్ డైరెక్టరీ విభాగానికి చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ షేక్ అబ్దుల్ బషీర్ సేవలు చిరస్మరణీయం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 29)

దివంగత నేత కామ్రేడ్ షేక్ అబ్దుల్ బషీర్ చిరస్మరనీయుడని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి ఎన్జీవో కార్యాలయంలో శుక్రవారం అబ్దుల్ బషీర్ 5వ వర్ధంతిని ఎన్జీఓ సంఘాలు, నాయకులు, కుటుంబ సభ్యులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఉద్యోగ వర్గాల అభ్యున్నతి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో పనిచేసి కనిగిరికి గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు సయ్యద్ యాసిన్, రవీంద్రబాబులు మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధత, పోరాట ప్రతిమ గల వ్యక్తి అబ్దుల్ బషీర్ అని కొనియాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పక్షాన సమస్యలు కోసం అనేక పోరాటాలు చేసి విజయం సాధించారని తెలిపారు. ఉద్యోగస్తుల హక్కుల కోసం బషీర్ అనేక పోరాటాలు చేశారని తెలిపారు. అనంతరం బషీర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. గార్లపేట రోడ్డులో గల వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ నాయకులు హజరత్ అలీ, సింగంపల్లి రాం ప్రసాద్, కనిగిరి అభివృద్ధి కమిటీ చైర్మన్ ధూళిపాళ్ళ మల్లికార్జున్, వివిధ సంఘాల నాయకులు నాయబ్ రసూల్, గయాజ్, మస్తాన్ వలి, గుడ్ హెల్ప్ రమేష్ బాబు,నవ కుమార్ జలీల్,సుమైర్,హన్ను, బన్ను హరిబాబు, నారాయణ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# కంభాలపాడులో పంట నమోదు పరిశీలన



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 29)

కంభాలపాడు గ్రామంలో ఈ పంట నమోదును మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు పరిశీలించడం జరిగింది. ఆయన ఈ పంట నమోదు గురించి తెలియజేస్తూ ఖరీఫ్ 2025 సీజన్లో సాగు చేసిన అన్ని పంటల వివరాలను రైతులందరూ సహకరించి వారి యొక్క పంటను ఈ పంట క్రింద నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ సంవత్సరం నుండి ఖాళీగా ఉన్న పంట పొలాలను కూడా సాగులో లేనట్టుగా వాటిని కూడా ఈ పంట నమోదు చేయాలని పై అధికారులు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కనుక సాగులో ఉన్నటువంటి పంట మరియు సాగులో లేనటువంటి పొలాలను కూడా ఈ పంట క్రింద నమోదు చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులు అందరికి తెలియజేయడం జరిగింది. కావున మండలంలోని రైతులందరూ సహకరించి పంట సాగు చేసినటువంటి అన్ని వివరాలు తెలియజేస్తూ అదేవిధంగా సాగులో లేనటువంటి భూమి వివరాలు కూడా తెలియజేస్తూ గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి వాళ్ళకు రైతులు పూర్తి వివరాలు తెలియజేసి వాళ్ళ ద్వారా మీయొక్క పంట పొలాలను పూర్తిస్థాయిలో ఈ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి కోరడం జరిగింది. ఈ ఖరీఫ్ సీజన్లో పొదిలి మండలంలో సాగుచేసిన కంది మరియు సజ్జ పంటలకు రైతులు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద క్రాఫ్ ఇన్సూరెన్స్ ను నమోదు చేయించుకోవడం జరిగింది . క్రాప్ ఇన్సూరెన్సు నమోదు చేయించుకున్నటువంటి ప్రతి రైతు తమ గ్రామ రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి అక్కడ ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ప్రతి రైతు సాగు చేస్తున్న సర్వే నెంబర్ లోని విస్తీర్ణాన్ని ఈ పంట నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ పంట చేయటం వలన రైతులకు కలిగే ప్రయోజనాలు ఏమనగా అధిక వర్షాలు లేదా అనావృష్టి పరిస్థితుల్లో పంట నష్టాలను అంచనా వేయటానికి అదేవిధంగా పంట పండిన తర్వాత కూడా పంటను అమ్ముకోవడానికి అనగా మార్కెట్లో రేటు మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్న ఎడల ప్రభుత్వం ద్వారా మద్దతు ధరకు ఆ పంటను కొనుగోలు చేయడానికి ఉపయోగపడుతుందని కావున రైతు సోదరులు అందరూ సహకరించి ఈ పంట నమోదు సెప్టెంబర్ 15 లోపల చేయించుకోగలరని రైతులను వ్యవసాయ అధికారి కోరారు.



# సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కందుల సతీమణి వసంతలక్ష్మీ

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, ఆగస్టు 29)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి కొనకనమిట్ల మండలంలోని పలు గ్రామాలలో గతంలో అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స తీసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎం సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో కొనకనమిట్ల మండలం బొజ్జ ఫిలిప్ (ఇరసలగుండం)కి రూ.4,48,677, కోడూరి జయ లక్ష్మమ్మ (పెదారికట్ల)కి రూ.43,727, తోట వెంకట నరసమ్మ (చిన్నారి కట్ల)కి రూ.16,000, జమ్ముల వెంకటనారాయణ (గనివినిపాడు)కి రూ.43,961, చప్పిడి శైలజ (సిద్దవరం)కి రూ.37,054, పనిదపు పద్మ (చినమనగుండం)కి రూ.77,478, గాలిముట్టి విశ్రాంతమ్మ (గార్లదిన్నె)కి రూ.1,48,991, అంకాల శిరీష (కొనకనమిట్ల)కి రూ.1,80,000, కాలే బ్రహ్మయ్య (వాగుమడుగు) రూ.40,541 వెరసి మొత్తం రూ.10,36,429లను చెక్కుల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, ముప్వ కాటం రాజు, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









## కుటుంబ సభ్యులే తన బిడ్డ చావుకు కారణం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)




కన్న బిడ్డలను చూసుకునేందుకు తన మామ గారి ఇంటికి వెళ్లిన అల్లుడిని అత్త, మామ, భార్య కలిసి చంపారంటూ తల్లి ఫిర్యాదు చేసింది. తన కుమారునికి వివాహమైన దగ్గర నుండి భార్యాభర్తలకు సరైన సఖ్యత లేదని అయినప్పటికీ పిల్లల కోసం పిల్లలను చూసుకునేందుకు తన కొడుకు అత్తగారింటికి వెళ్లి వస్తుంటాడన్నారు. ఈ క్రమంలో కావాలని తన కుమారుడిని చంపారంటూ మృతుని తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. వివరాల్లోనికి వెళితే చీమకుర్తి మండలం పల్లమల్లి గ్రామానికి చెందిన గండి నిర్మల, అజయ్‌లకు మూడు సంవత్సరాల క్రితం వివాహం అయింది. వివాహం అనంతరం కొంతకాలం కలిసి ఉన్నప్పటికీ తరువాత ఎవరికి వారు ఒంటరిగా జీవిస్తున్నారు. అజయ్ బిల్డర్ పనులు చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ భార్యాపిల్లలకు కూడా కొంత ఇస్తూ ఉంటాడు. ఈ క్రమంలో బేల్దారు పనుల నుండి ఇంటికి వచ్చిన అజయ్ తన పిల్లలను చూసేందుకు అత్తగారింటికి వెళ్ళాడు. అక్కడ ఏం జరిగిందో ఏమో కానీ వెళ్లిన వారం రోజుల కల్లా శవమయ్యాడు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు మార్చురీకి తీసుకువచ్చారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారిస్తున్నారు. అయితే మృతుని తల్లి మాట్లాడుతూ తన కుమారులు ఇద్దరిని కూడా కోడళ్లే చంపారని ఆవేదన వ్యక్తం చేసింది. తన కుమారులకు మద్యం తాగే అలవాటు ఉందని అయితే భార్యాపిల్లలను సక్రమంగానే చూసుకుంటారని వారికి ఇష్టం లేక వారిని అంతమొందించారని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ వయసులో తను తన బిడ్డలను దూరం చేసుకుని ఎలా బతకాలంటు రోదించింది. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి కలుగజేసుకుని తన కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకంది.



## అడిగిన వారికి లేదనకుండా చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ సాయం

### విమర్శలు చేసేవారు ఒక్కసారి ప్రభుత్వాస్పత్రులకు రావాలి

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 29)

అడిగిన వారికి లేదనకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ సాయం అంది స్తున్నారని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. వైకాపా ప్రభుత్వం 5ఏళ్లలో చేసిన సాయాన్ని కూటమి ఏడాదిలో అధిగమించడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. జగన్ రూ.10 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా ఇచ్చినా ఆగని సంక్షేమం, అభివృద్ధి, సీఎంఆర్ఎఫ్ సహాయ పంపిణీలే చంద్రబాబు-అతడికి మధ్య తేడా అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయం లో 73 మంది లబ్ధిదారులకు రూ.38.43 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రంలో రూ. 500 కోట్లు పైగా, వినుకొండ నియోజక వర్గంలో 832 మంది లబ్ధిదారులకు రూ.5 కోట్ల 79 లక్షల 49 వేల 978 సీఎంఆర్ఎఫ్ సాయం చేశామన్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ.. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సంప్ర దిస్తే తప్పక సాయం లభిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగానే రూ.1129 కోట్లతో 4,472 గ్రామాల్లో ఏర్పాటుచేయనున్న విలేజ్ క్లీనిక్‌ల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు చీఫ్‌విప్ జీవీ. అక్కడికే వైద్యులు వచ్చి పరీక్షలు చేసి మందులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 5 ఏళ్ల వైకాపా ప్రభుత్వంలో ఆస్పత్రులకు వెళితే కనీసం ఔషధాలు లేని దుస్థితులు చూశామన్నారు. ఆస్పత్రుల్ని నిర్వీర్యం చేయడమే కాక నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడా రని మండిపడ్డారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలి



## జిల్లా కలెక్టర్ జె వెంటనే మురళి

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 29)**
ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంటనే మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పర్యాటక దినోత్సవ ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా బాపట్లలోని సూర్యలంక బీచ్‌లో సెప్టెంబర్ 26, 27, 28 తేదీలలో బీచ్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ నలుమూలల నుండి పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఎక్కువ సంఖ్యలో తెలుగు రాష్ట్ర ప్రజలు ఈ కార్యక్రమాన్ని తిలకించుటకు విచ్చేస్తారని అన్నారు.ఈ మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమాల్లో తెలుగుదనం ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతిరోజు వివిధ రకాల కార్యక్రమాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలను ఆహ్లాదకరమైన సముద్రతీరంలో నిర్వహించుకోవడం చాలా ఆనందదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకునే విధంగా ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలలో బీచ్ క్రీడలు,పర్యాటక, సాంస్కృతిక, వినోద అంశాలను జోడించి జిల్లా ప్రత్యేకతను చాటేలా ఉండాలని ఆయన సూచించారు. మూడు రోజుల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు, బీచ్ క్రీడలు, సంగీత నృత్య వినోదం, ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు సందర్శకులను అలరించే విధంగా ఉండాలన్నారు. సంగీతం, నృత్యం, వినోదం వంటి కార్యక్రమాలను తెలుగు సినీ ప్రముఖులచే ఏర్పాటు చేయాలని, తద్వారా ఎక్కువమంది ఈ కార్యక్రమాలకు హాజరయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో లేజర్, సాహసోపేతమైన విన్యాసాలు, గాలిపటాల ఎగరవేయటం, పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం, సెల్ఫీ పాయింట్లు మొదలగు వాటిని ఏర్పాటు చేయాలన్నారు. ఫుడ్ స్టాల్స్ లో భోజన ప్రియులను ఆకట్టుకునే విధంగా వివిధ రకాలైన తెలుగు సాంప్రదాయ వంటకాలను ఏర్పాటు చేయాలన్నారు. సందర్శకుల కోసం చేనేత, జీడిపప్పు ప్రాసెసింగ్, మత్స్యకార పనులను తెలియజేసే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సూర్యలంక బీచ్ లో మూడు రోజుల పాటు జరిగే పర్యాటక దినోత్సవ కార్యక్రమాలకు వేలాది సంఖ్యలో సందర్శకులు ఇచ్చేస్తారని వారి కొరకు వాహనాల పార్కింగ్కు స్థలాలను నిర్దేశించాలని ఆయన అధికారులను ఆదేశించారు. బాపట్ల పట్టణంలోనూ, సూర్యలంక బీచ్ పరిసర ప్రాంతాలలో రద్దీని నియంత్రించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన పోలీస్ శాఖకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా సూర్యలంక బీచ్ పర్యాటక రంగంగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా రామాపురం బీచ్ లో కూడా మూడు రోజు పాటు సాంస్కృతిక,వినోద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం లో భాగంగా సెప్టెంబర్ 27వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సూర్యలంక బీచ్ కు వస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని ఆయన పోలీస్ యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. సూర్యలంక బీచ్‌ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు గాను పలు కార్యక్రమాలకు ముఖ్యమంత్రివర్యులు శంకుస్థాపనలు చేస్తారని ఆయన తెలిపారు. సూర్యలంక బీచ్‌లో పర్యాటక దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు మరియు వాహనాల పార్కింగ్‌కు స్థలాలను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి, రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, రాష్ట్ర పర్యాటక శాఖ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, పర్యాటక శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు లక్ష్మీ ప్రసన్న, బాపట్ల పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, డిఆర్‌డిఎ పిడి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియ, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో మెగా జాబ్ మేళా

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 29)**
టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు నందు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన మెగా జాబ్ మేళా నందు 12 ప్రముఖ కంపెనీలు 665 పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి 20 మంది హాజరై వారిలో 14 మంది పోర్టు మేనేజ్మెంట్ సర్వీస్, చెన్నై కంపెనీ నందు ఉద్యోగాలు పొందారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



# సామాజిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాల డిజిటలైజేషన్ ట్రైనింగ్ కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 29)**
మండల కేంద్రమైన ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం ఉలవపాడు నందు శుక్రవారం మండలంలోని కరేడు మరియు చాకిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేయుచున్న ఆరోగ్య కార్యకర్తలు పోర్టల్ అనగా వ్యాధి నిరోధక టీకాల డిజిటలైజేషన్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇకనుండి పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లల యొక్క వ్యాధి నిరోధక టీకాల యొక్క సర్టిఫికేట్ డిజిటలైజేషన్ చేయబడుతుంది. ఐదు సంవత్సరాల పూర్తయిన వెంటనే వారికి డిజిటలైజేషన్ సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుంది ఇవన్నీ కూడాను ఆరోగ్య కార్యకర్తలకు ఆ యొక్క యాప్‌లో ఏ విధంగా నమోదు చేయాలి వారికి ఇచ్చేటువంటి వ్యాధి నిరోధక టీకాలు అన్నీ కూడాను ఈ విధంగా నమోదు చేయాలి నేర్పించడం జరిగింది. ఇక నుండి అందరూ ఆరోగ్య కార్యకర్తలు టీకాలు వేసిన వెంటనే ఈ యొక్క యాప్‌లో నమోదు చేయడం జరగాలని వివరించడం జరిగింది. గతంలో వేసిన వ్యాధి నిరోధక టీకాలు కూడాను ఈ యాప్‌లో నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యూ విన్ కోఆర్డినేటర్ డానియల్, కరేడు వైద్యాధికారి డాక్టర్ ఏ అనిల్ కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 29)**
వినుకొండ పట్టణంలోని నిమ్మళబావి బజారులో గల శ్రీ కందుకూరి అంకమ్మ తల్లి దేవస్థానం ఆవరణలో జరుగుతున్న గణేష్ ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు భక్తుల కోసం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భముగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సేవా సమితి సభ్యులు కూడా గణేశుడిని దర్శించుకున్నారు. అలాగే మహిళా భక్తులు ప్రదర్శించిన కోలాటం వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చింది. ఐదవ రోజు స్వామివారికి సమర్పించిన లడ్డూను వేలం వేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేలంపాట ద్వారా వచ్చిన నిధులను ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తామని వారు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణేషుడి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.





# ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)**
ఒంగోలులోని ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు.
నగరంలోని పలు ప్రవేట్ ఆసుపత్రులు మరియు స్కాన్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో మొత్తం తొమిది టైమ్స్ ద్వారా ప్రవేట్ ఆసుపతులను తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రులు నిర్వహిస్తున్న వివిధ రికార్డులను ఘనంగా పరిశీలిస్తున్నారు. అక్కడ రోగులకు అందిస్తున్న సేవలను, వాటి వివరణ నమోదు చేస్తున్న రికార్డులను కూడా నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా నగరంలోని పలు జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహిస్తున్న ప్రతిఒక్కరూ ఆంధ్రప్రదేశ్ అల్లోపతి క్లినికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, 2002 కింద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఎవరైతే నమోదు చేసుకోరో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి కూడా తప్పనిసరిగా పొల్యూషన్, ఫైర్, బయో మెడికల్ వేస్టేజీ అనుమతి పత్రాలు కూడాకలిగి ఉండాలన్నారు. ఆసుపత్రులు అందిస్తున్న సేవలు వాటికి వారు వసూలు చేసే ధరలపాట్టికలనుకూడా తెలియజేసేలా ధరల బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించా రు. ప్రైవేట్ ఆసుపత్రులు వారు కనీసంగా నిర్వహించవలసిన ఓపి రిజిస్టర్, ఐపి రిజిస్టర్, కేస్ షీట్లు, తదితర రిజిస్టర్లు కూడా తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ తని ఖీల్లో డాక్టర్ శ్రవణ్ కుమార్ . మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి పై విజిలెన్స్ విచారణ

## నెల్లూరు జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 29)**
నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన నెల్లూరు అభివృద్ధి సమీక్షా సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గంలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ ఎంక్వైరీ వేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.. గత ప్రభుత్వంలో కందుకూరు పట్టణంలోని ఎంఐజి లేఅవుట్, జగనన్న కాలనీల భూ సేకరణ మరియు మట్టి తోలకాలలో భారీ అవినీతి జరిగిందని మంత్రివర్యులు వారికి తెలియజేసి దానికి కారణమైన అవినీతి కాంట్రాక్టర్ల చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# అంగన్‌వాడీ కార్యకర్తలతో సమీక్ష



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 29)

కొండపి ఐసిడిఎస్ ఆఫీసు నందు సెక్టార్ మీటింగ్ జరుగుతున్న సమయంలో కొండపి సీడీపిఓఆఫీస్ నందుఆకస్మికంగాతనిఖీ చేసిన జిల్లా ఎస్ సువర్ణ అనంతరం సెక్టార్ మీటింగ్‌లో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రికార్డులు సక్రమంగా రాస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకుని, పిల్లలు బరువు తక్కువ ఉన్న పిల్లలను ప్రతి నెల కచ్చితంగా బరువులు చూడాలన్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించేలా చూడాలని కార్యకర్తలని ఆదేశించారు. తల్లి గర్భంతో ఉన్న దగ్గర నుండి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని వారి తల్లులకు తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుశీల, సూపర్వైజర్ విక్టోరియా రాణి, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)

రోజు రోజుకు తెలుగు భాష ను ఉపయోగించటం తగ్గిపోతూ ఉందని దాన్ని పెంపొందించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఒంగోలు ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళేశ్వరరావు అన్నారు. ఒంగోలు బండ్లమిట్టలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జి.కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి తెలుగు భాషా దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా వారు పాల్గొన్నారు. గతంలో గల గ్రాంథిక భాష యొక్క ఇబ్బందిని వ్యవహారిక భాష యొక్క అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి శ్రీ మామిల్లపల్లి శ్రీనివాసరెడ్డి పాల్గొని తెలుగు భాష యొక్క ఔన్నత్యాన్ని, తెలుగు భాష యొక్క అవసరాన్ని నొక్కి వక్కాణించారు. ఇతర భాషలను, ఇతర శాస్త్రాలు ఎన్ని నేర్చుకున్నప్పటికీ మాతృభాష మాత్రం విడనాడ రాదని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష పండితులు తెలుగు భాషా దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. విద్యార్థులు తెలుగు భాష యొక్క ఔన్నత్యాన్ని తెలుపుతూ అనేక మంది విద్యార్థులు పాటలు, పద్యాలు, భరతనాట్యము, ఫోక్ డాన్స్, వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ డి చంద్రశేఖర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పటిష్ట భద్రత ఏర్పాట్లు

కొత్తపట్నం తీర ప్రాంతాల్లో నిమజ్జనాలు జరిగే ప్రదేశాలను పరిశీలించిన
జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్
నిమజ్జన ప్రదేశాల్లో గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు, ఫ్లడ్ లైట్లు, నాటు పడవలు సిద్ధం
నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా,
అన్ని ముందస్తూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు
చిన్న పిల్లలు సముద్రంలో దిగకుండా జాగ్రత్తలు పాటించాలి
నిర్దేశిత సమయాల్లోనే నిమజ్జనాలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు
నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
నిమజ్జనాలలో ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే
వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
గజ ఈతగాళ్లకు ప్రత్యేకంగా టీషర్టు పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ దామోదర్
కొత్తపట్నం నిమజ్జన ప్రాంతాల్లో 5 డ్రోన్లు,
సీసీ కెమెరాల ద్వారా నిఘా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)

వినాయక చవితి ఉత్సవాల అనంతరం జరిగే విగ్రహా నిమజ్జనాల దృష్ట్యా జిల్లాలో నిమజ్జనాలు అధికంగా జరిగే కొత్తపట్నం తీర ప్రాంతాలను శుక్రవారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పోలీసు అధికారులతో కలిసి సందర్శించి, నిమజ్జన ప్రదేశాలను పరిశీలించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిమజ్జనం జరుగుతున్న ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ముఖ్య నిమజ్జనల వద్ద డ్రోన్లు మరియు సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉంచటం, భద్రతా దళాలు, స్పెషల్ బృందాలు కూడా విధుల్లో భాగంగా పాల్గొన్నాయి. తీరంలోని పలు ప్రాంతాల్లో నిమజ్జన ప్రక్రియ సజావుగా, భద్రతతో జరిగేందుకు అవసరమైన జాగ్రత్తలు, ప్రత్యేక ఏర్పాట్లపై పోలీసులు అధికారులకు పలు సూచనలు అందజేశారు. విగ్రహాల నిమజ్జనాల్లో ఎలాంటి అపశ్రుతులు లేదా అవాంతరాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రమాదాలు సంభవించకుండా అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత సమయాల్లోనే నిమజ్జనాలు జరగేలా చూడాలని, ట్రాఫిక్‌ను సమర్ధవంతంగా నియంత్రించాలని, భక్తులు ఎక్కువ లోతులోకి వెళ్ళకుండా, చిన్న పిల్లలు సముద్రంలో దిగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.





నిమజ్జన ప్రాంతాల్లో గజఈతగాళ్లు, ఫ్లడ్ లైట్లు, లైఫ్ జాకెట్లు, నాటు పడవలు వంటి అవసరమైన భద్రతా సామాగ్రి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గజఈతగాళ్లకు ప్రత్యేక టీషర్టులు అందజేయడం ద్వారా వారు తేలికగా గుర్తించబడేలా చర్యలు తీసుకున్నట్టు ఎస్పీ తెలిపారు. భద్రత చర్యల్లో భాగంగా మెరైన్ పోలీసులు కూడా సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జన ప్రక్రియ కోసం పోలీసు శాఖ తరఫున అన్ని భద్రతా, బందోబస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, పటిష్ట భద్రతా ఏర్పాట్లతో జరుగుతుంది. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా, పోలీసులు మరియు మెరైన్ పోలీసులు కలసి విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో గజఈతగాళ్లను నియమించి, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచామని వివరించారు. గ్రామంలో వృద్ధులు, చిన్నపిల్లలు, మరియు అనారోగ్యంతో బాధపడుతున్నవారిని దృష్టిలో ఉంచుకొని, డీజే సౌండ్, మైకులను గ్రామంలో ఉపయోగించకుండా గ్రామం బయటే ఆపుకుని, అక్కణ్ణుంచి నిమజ్జనానికి బయలుదేరాలి. భక్తులు పోలీసులకు సహకరిస్తూ, సూచనలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా పూర్తి చేయాలన్నారు. నిమజ్జన కార్యక్రమాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భక్తులు ప్రతిష్టించిన విగ్రహాలను కాలువలు, చెరువులు, నదుల వంటి నిమజ్జన ప్రదేశాల్లో ముందుగానే గుర్తించామని, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ స్టేషన్ అధికారులు కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రమణ కుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్, వెంకట కృష్ణయ్య, మెరైన్ ఎస్ఐ సుబ్బారావు, సిబ్బంది ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం కావాలి

## అన్ని విభాగాల అధికారులకు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆదేశం

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 29)

నియోజకవర్గవ్యాప్తంగా అర్జీలతో వచ్చే ప్రజల ప్రతిసమస్య పరిష్కారమే అధికారుల తొలి ప్రాధాన్యం కావాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశించారు. ఎప్పుడైతే అది సాధిస్తామో తమ వద్దకు వచ్చే ఫిర్యాదులు, అర్జీలు ఎప్పుడైతే సున్నాకు చేరుకుంటాయో అప్పుడే ప్రజాదర్బార్ కార్యక్రమాలకు నిజమైన సార్థకత అన్నారు. వినుకొండ పట్టణం కొత్తపేటలోని తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలు నేరుగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. వివిధ మండలాల నుంచి తరలివచ్చిన ప్రజల సమస్యలను శ్రద్ధగా విని వారికి అండగా ఉంటామని, పరిష్కారం చూపుతామని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయం, పోలీస్, తాగునీటి సహా వివిధ సమస్యలపై 41 అర్జీలు వచ్చాయి. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ





నియోజకవర్గం అభివృద్ధి, స్థానిక, ప్రజా సమస్యలకే ఎల్లవేళల తన తొలి ప్రాధాన్యమన్నారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఎప్పుడైనా తన కార్యాలయానికి రావచ్చొని.. ఈ ప్రజాదర్బార్ ఒక వేదిక మాత్రమే అన్న ఆయన ప్రతీ రోజు, ప్రతీ క్షణం నేను ప్రజల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రైతులు, వృద్ధులు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధికారులు కాస్త ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

# ఘనంగా పాఠశాలలో జాతీయ క్రీడా తెలుగు భాషా దినోత్సవం వేడుకలు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 29)

తర్లుపాడు మండలం, కలుజువ్వలపాడు పంచాయితీ లోని లింగారెడ్డి కాలనీలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో, జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె మౌలాలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పని చేయడం విజయానికి తొలి మెట్టు అన్నారు. అందులో భాగంగా గొప్ప క్రీడాకారుడైన మేజర్ ధ్యాన్చంద్ స్ఫూర్తిగా నిలిచారన్నారు. తెలుగు భాష పితామహు డు గిడుగు వెంకట రామమూర్తి పేరుపొందారన్నారు. మేజర్ ధ్యాన్చంద్, గిడుగు వెంకట రామమూర్తిగార్లగురించితెలుగుజాతి కొరకు చేసిన సేవలు గురించి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ కె మౌలాలి వివరించారు. ముందుగా వారి చిత్రపటాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులువారి చిత్రపటాలను చేతబోని కాలనీలో ప్రదర్శన గావించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కొత్తపట్నం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్




**పోలీస్ స్టేషన్ల పరిసరాలు, పలు రికార్డులు పరిశీలన**
**బీచ్‌ల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రతిష్ట చర్యలు తీసుకోవాలి**
**గణేష్ నిమజ్జన వేళ అప్రమత్తంగా ఉండాలి**
**నేర నియంత్రణ, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)
జిల్లాలోని పోలీస్ స్టేషన్ల స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి శనివారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ కొత్తపట్నం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసరాలు, సిబ్బంది పనితీరు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, కేసు డైరీలు, క్రైమ్ మ్యాప్, పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా , ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. బీచ్ ప్రాంతాల్లో తరచూ యాత్రికులు, భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. సిబ్బంది తరచుగా గ్రామాల్లో పర్యటించి స్థానిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి ఉద్యోగ బాధ్యతలతో పాటు, వ్యక్తిగత సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. వినాయక నిమజ్జన వేళ అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, భద్రతతో సాగేందుకు చర్యలు తీసుకోవాలని కొత్తపట్నం ఎస్సైకి ప్రత్యేకంగా సూచనలు చేశారు. సముద్రం వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తుగా పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, రాకపోకలు సజావుగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్, సిబ్బంది ఉన్నారు.

## డిగ్రీ కళాశాలలో తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 29)
మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మీ సుధారాణి అధ్యక్షతనలో శుక్రవారం బహుభాషావేత్త, చరిత్ర కారుడు, వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వేంకట రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు అధ్యాపకుడు వై. సుధాకర బాబు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు జీవిత విశేషాలను తెలిపి, వ్యావహారిక భాషా ఉద్యమం గురించి వివరించారు. వాడుక భాష వ్యవహారిక భాష కావాలని పరితపించి, పోరాడి సాధించిన పిడుగు, అందరికీ తెలుగు భాషను చేరువ చేయాలనే తపనతో వ్యవహారిక తెలుగును వాడుకలోకి తేవడానికి కృషి చేసిన వ్యక్తి గిడుగు రామ్మూర్తి పంతులు మాట్లాడే భాషకు, వ్రాసే భాషకు మధ్య గల అంతరాలను తొలగించడానికి గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన పోరాటాన్ని, వారు చేసిన భాషాసేవ గురించి వివరించారు. వారి స్ఫూర్తితో మనమంతా తెలుగు భాషాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. తెలుగు భాష పట్ల అభిమానంతో పాటు ఆచరణ కూడా ముఖ్యమని తెలిపారు. గణిత శాస్త్ర అధ్యాపకులు మాణిక్యరావు మాట్లాడుతూ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడానికి గల కారణాలను సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


## ఆరోగ్య కేంద్రంలో టాస్క్‌ఫోర్స్ టీమ్ పర్యవేక్షణ




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 29)
ఉలవపాడు మండలం కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల ఆత్మకూరు సచివాలయం పరిధిలో శుక్రవారం నెల్లూరు జిల్లా టాస్క్ ఫోర్స్ టీం వారు పర్యవేక్షించడం జరిగింది. గర్భవతులు, బాలింతలు మరియు చిన్నారులకు అందించేటువంటి టీకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా పర్యవేక్షించడం జరిగింది. అలాగే రికార్డులు సక్రమంగా ఉన్నాయా లేవా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎక్స్టెన్షన్ ఎడ్యుకేషన్ అధికారి నరసింహారావు మరియు డిస్టిక్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ శ్రీమతి షైనీ పర్యవేక్షించినారు. ఏఎన్ఎం రికార్డులను పరిశీలించడం జరిగింది. అలాగే ఎంఎల్ హెచ్ పి/సి హెచ్ ఓ రికార్డులన్నీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో కూడాను ఇదేవిధంగా గర్భవతులకు బాలింతలకు చిన్నారులకు సేవలు అందించాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ సీతారాములు, హెచ్ వి వసంత, ఆరోగ్య కార్యకర్త మాలతి, ఎం.ఎల్ హెచ్ పి కృషి యా బేగం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎన్‌లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)
స్థానిక ఎస్ ఎస్ ఎన్ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా తెలుగు భాషా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభ కు కళాశాల డైరెక్టర్ వై సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ మన మాతృ బాష గొప్పతనం తెలుసుకుని గౌరవించుకోవటం అందరి బాధ్యత అన్నారు. మాతృ బాష లో ప్రావిణ్యం కల్గిన ఏ భాష లో నైనా రాణిస్తారని



తెలిపారు. మన బాషా, సంస్కృతి ప్రతిఒక్కరు తెలుసుకోవాలన్నారు.తెలుగు వారి కీర్తి దశ దిశల వినిపించేలా పాటుపడాలని పిలుపునిచ్చారు.ఎన్ ఎస్ ఎస్ పోగ్రాం ఆఫీసర్ టి రాజేంద్ర బాబు మాట్లాడుతూ గిడుగు రామూర్తి పంతులు జయంతి ని పురస్కరించుకొని తెలుగు బాషా దినోత్సవం నిర్వహిస్తారని తెలిపారు.గ్రాంధిక భాషా సుడిగుండం లో చిక్కికున్న తెలుగు బాష ను వాడుక బాష గా వ్యవహరించేందుకు ఉద్యమించిన వ్యవహారిక బాషా ఉద్యమ నేత గిడుగు రామూర్తి పంతులు అని కొనియాడారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పోగ్రాం అధికారి పి నీలిమ, పి రవితేజ, ఎస్ కే నిరోషా, వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డి, పూర్ణ చంద్రరావు, జోసఫ్, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## పుష్పలత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 29)
వినుకొండ పట్టణం కళ్యాణపురి కాలనీలో ఈనెల 21వ తేదీన దోపిడి దొంగల చేతిలో దారుణంగా హత్యగావించినబడిన ఆలపాటి పుష్పలత కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు శుక్రవారం పరామర్శించారు. మృతురాలి భర్త ఆలపాటి రవిని పరామర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. రవి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, దోపిడి దొంగలను కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. చీఫ్ విప్ జీవి ఆంజనేయులు వెంట కూటమి నాయకులు ఉన్నారు.

## మాంటిసోరి స్కూల్‌లో ఘనంగా మాతృభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)
ఒంగోలు మాంటిసోరి స్కూల్‌లో మాతృభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. కందుకూరి వీరేశలింగం జీవిత చరిత్ర ను సూర్య తేజ కథకుడిగా, ఓం ప్రకాష్ , రాంబాయి వంతలుగా బుర్రకథ రూపంలో వివరించారు. తెలుగు తల్లి గొప్పతనాన్ని ప్రతిబింబించే 8వ తరగతి మరియు 9వ తరగతి విద్యార్థుల నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే, ప్రముఖ క్రీడాకారుల వేషధారణలో పాల్గొన్న విద్యార్థులు, ఆ క్రీడాకారుల సాధనల గురించి వివరించి అందరినీ మెప్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శబరినాథ్, ప్రిన్సిపాల్ నూరుదీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## బాలల సమగ్ర అభివృద్ధే బంగారు బాల్యం లక్ష్యం తహసీల్దార్ రవిశంకర్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 29)

బంగారు బాల్యం కార్యక్రమం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం కనిగిరి మండలం ఎరువారి పల్లి గ్రామంలో బంగారు బాల్యం కమిటి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణ, విద్యా ప్రాధాన్యత, బాలికల రక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించబడింది. ర్యాలీలో సచివాలయం సిబ్బంది, విద్యార్థులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని నినాదాలతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ సందర్భంగా కనిగిరి తహసీల్దార్ ఎ. వి రవిశంకర్ మాట్లాడుతూ బాలల సమగ్రాభివృద్ధే బంగారు బాల్యం లక్ష్యమని అన్నారు. బాలల సమగ్ర అభివృద్ధి కొరకు గత సంవత్సరం ఇదే రోజున మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయులు, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా, నోబెల్ అవార్డు గ్రహీత కైలాస సత్యార్ధి చేతుల మీదగా ప్రారంభించబడిన బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా గత ఒక సంవత్సరం కాలంలో అనేక గ్రామాలలో బాల్య వివాహాలు అరికట్టబడి, బాలల హక్కులపై అవగాహన విస్తృతమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దమ్ము వెంకటయ్య, ఆర్ ఐ సుధాకర్, విఆర్ఓ ప్రసాద్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సాంబశివ ప్రసాద్, గ్రామ బంగారు బాల్యం కమిటి సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, రిటైర్డ్ ఎంఈఓ నాగిరెడ్డి, సచివాలయం సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, మహిళా సంఘాలు, గ్రామస్థులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా మురారి వెంకటేశ్వర్లు

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 29)



మండలంలోని మీర్జపేట పంచాయితీ, కారుమానుపల్లె గ్రామానికి చెందిన మురారి వెంకటేశ్వర్లు వైయస్సార్ పార్టీ స్థాపించినప్పటి నుంచి నేటి వరకు శక్తి వంచన లేకుండా పార్టీ కోసం కృషి చేస్తున్నటువంటి ఈయన కృషిని పార్టీ అధిష్టానం గుర్తించి రాష్ట్ర వైయస్సార్సీపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా రాష్ట్ర అధినాయకత్వం ఈయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మురారి వెంకటేశ్వర్లు ఒక సామాన్యమైన పేద దళిత కుటుంబంలో జన్మించాడు. మంచి విద్యావంతుడు, క్రమశిక్షణ పట్టుదల, నమ్మకం కలిగినవ్యక్తిగా ఉండటాన్ని గమనించిన మండల ప్రజలు ఈయనను రెండు సార్లు మండల కన్వీనర్‌గాను, రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శిగాను, ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో పరిశీలకుడిగా పనిచేశారు. అంచలంచెలుగా ఎదుగుతున్న ఈయన యొక్క పనితీరును గుర్తించి వైఎస్ఆర్సిపి అధిష్టానం మురారి సతీమణి అయినాతే జోరమ్మకు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డులో డైరెక్టర్‌గా కూడా నియమించడం జరిగింది. ప్రస్తుతం మురారికి రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఇవ్వడాన్ని మండల ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలు కూడా హర్షవ్యక్తం చేస్తున్నారు. ఈ పదవిని తనకు కట్టబెట్టిన రాష్ట్రఅధిష్టానానికి, గిద్దలూరు, మార్కాపురంనియోజకవర్గ ఇన్చార్జిలకు, అభిమానులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. నాయకులు తన పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా తన వంతు శక్తి వంచన లేకుండాపార్టీ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానని పాత్రికేయులతో ముచ్చటించారు.

## బిగ్ హెల్ప్ సంస్థ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 29)

మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానికజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20మంది పేదవిద్యార్థులకు ఒక్కొక్కరికి 350 రూపాయల చొప్పున రూ. 7,000లు విలువ చేసే విద్యా సామాగ్రిని బిగ్‌హెల్ప్ సంస్థ వారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్, ప్రాజెక్టు డైరెక్టర్ గోసు శ్రీనివాసులు, పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యావహారిక భాషోద్యమ వైతాళికుడు గిడుగు













(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)

ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 4గంటలకు స్థానిక ఒంగోలులోని జిల్లా గ్రంథాలయంలో గిడుగు రామమూర్తి పంతులు 162 జయంతి, తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జి. వి. శివారెడ్డి మాట్లాడుతూ వ్యావహారిక భాషా ఉద్యమ పితామహుడు గా ప్రసిద్ధి గాంచిన గొప్ప సాహితీవేత్త, సాహిత్య వ్యాసంగంలోనూ, నూతన విద్యా రంగంలోనూ, గ్రాంథిక భాషను వాడకుండా వ్యవహారిక భాషను వాడాలన్న మహెూద్యమానికి ప్రాణం పోసిన వాడు గిడుగు అని పేర్కొన్నారు. ఈరోజు ఉదయం ముందుగా స్థానిక కర్నూల్ రోడ్డు జంక్షన్ వద్ద ఉన్న తెలుగు తల్లి విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి, పూలాభిషేకం చేసి తదుపరి కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న ఎర్రన, జాషువా విగ్రహాలను పూలమాలలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని తెలుగు తల్లికి పూలమాలలతో అలంకరించారు. సాయంత్రం జరిగిన సభకు సంస్థ అధ్యక్షులు డా నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించగా, కార్యదర్శి కుర్రా ప్రసాద్ బాబు సభా నిర్వహణ చేశారు. ఈసభకు వక్తగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ వాడుక భాషోద్యమానికి సారధ్యం వహించి, వాడుక భాషలోనే ప్రజల వ్యవహారాలన్నీ జరగాలని, దాన్ని లక్ష్యంగా చేసుకుని, దానికోసం గ్రాంథిక భాషావాదులతో తగవులు పడి చివరకు విజయాన్ని సాధించిన వైతాళికుడు గిడుగు అని అన్నారు. మరో వక్త నరసం గౌరవాధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ మాట్లాడుతూ తెలుగు భాష అభివృద్ధి కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని, నేటి యువతరం అందుకు ముందుకు వచ్చేలా విద్యార్థులకు పద్య పఠన పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని, అందుకోసం మనం ప్రయత్నం చేయాలని సూచించారు. సంస్థ అధ్యక్షులు డా. నూనె అంకమ్మరావు, కార్యదర్శి కుర్రాప్రసాద్ బాబులు వ్యవహారిక భాషా గొప్పతనాన్ని గురించి వివరిస్తూ"స్వభాష స్వగృహం వంటిది'. స్వేచ్ఛగా మనము మన ఇంట్లో వున్న ప్రతి వస్తువు ఎక్కడ ఏమూల వున్నదో చీకటి లోనైనా తెలుసుకోగలిగినట్లే స్వభాషలో మన అభిప్రాయములు మన ఊహలు స్వేచ్ఛగా తెలియజేయగలరు" అని గిడుగు వారి భావాన్ని సంయుక్తంగా వెల్లడించారు. తదుపరి విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి కాళహస్తి సంపూర్ణ ఉపన్యసిస్తూ పుట్టుకతోనే కొందరు, మరికొందరు పరిస్థితుల ప్రభావం వల్ల గొప్పవారు అవుతారని, కానీ గిడుగు వారు స్వయంకృషితోనే వ్యవహారిక భాషోద్యమ పితామహుడయ్యారని కితాబిచ్చారు. మరో విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి నన్నపనేని రవి మాట్లాడుతూ గిడుగు, గురజాడ కు మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు.. ఆతర్వాత కవులు, కవయిత్రులందరితో కవి సమ్మేళనం జరిగింది.

ఈకార్యక్రమంలో మిడసల మల్లికార్జున రావు, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈకార్యక్రమానికి కె బాలకోటయ్య, సిహెచ్ కోటేశ్వరరావు , బీరం అరుణ, ఓరుగంటి ప్రసాద్ తదితరులు నిర్వహణ సహకారాన్ని అందించగా పి గోవర్ధన్‌రెడ్డి, ధేనువకొండ సుబ్బారావు, అంగలకుర్తి ప్రసాద్, యం సూర్యకళ, నాళం నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కవిసమ్మేళనంలో కవయిత్రులు వి ఝాన్సీదుర్గ, పరాంకుశం కృష్ణవేణి, శ్రీరామచంద్రుని లక్ష్మి ,జంధ్యాల కామేశ్వరి, బీరం అరుణ, బండారు సునీత, ఎన్ లక్ష్మీనాంచారమ్మ, జి పద్మజాతో పాటు కవులు యు. వి. రత్నం, పిన్ని వెంకటేశ్వర్లు, కప్పగంతు జయరామయ్య, కెయస్వీ ప్రసాద్, చుండూరు శ్రీనివాసరావు, డివిఎస్ రామాచార్యులు, యన్. శ్రీనివాస్ ప్రసాద్ ,షేక్ సంధాని, కందుల మధు, తదితరులు పాల్గొని తెలుగు భాష గొప్పతనాన్ని గురించి కీర్తించారు. అనంతరం కవులందర్నీ సంస్థ పక్షాన ఘనంగా సత్కరించారు.

# జిల్లాలో దళిత, గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తా



### ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు పొన్నర్సు సునీత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 29)

జిల్లాలో దళిత, గిరిజనుల అభ్యున్నతికి కృషిచేస్తానని నూతనంగా నియమితులైన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు పొన్నర్సు సునీత శ్రీహరి అన్నారు. నూతనంగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలుగా నియమితులైన ఆమె శుక్రవారం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పదవుల భర్తీలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో దళిత గిరిజనుల సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు సూచించారు. పార్టీలకు అతీతంగా దళిత గిరిజనులకు సేవలు అందించి ప్రభుత్వానికి, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దామచర్ల ఆకాంక్షించారు. గత వైసిపి ప్రభుత్వంలో దళితులు, గిరిజనులు అభ్యున్నతికి చర్యలు తీసుకుపోగా వారిపై దాడులు చేసి అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని పొన్నర్సు సునీత శ్రీహరి ఆరోపించారు. వందలాది అట్రాసిటీ కేసులు పెండింగ్లో ఉన్న వాటిని పరిష్కరించడంలో నాటి వైసీపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. దళిత గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా పని చేసి గిరిజనులు, దళితుల బలోపేతానికి పాటుపడతానని పొన్నర్సు సునీత శ్రీహరి తెలిపారు. సెప్టెంబర్ 2వ తేదీన ప్రకాశం భవనంలో జరిగే ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పెండింగ్లో ఉన్న కేసుల పురోగతి, బాధితులకు అందిస్తున్న న్యాయ పరమైన చర్యలు గురించి చర్చించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. తనకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు కు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు పొన్నర్సు మురళి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు బాబురావు, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాయబ్ రసూల్‌తో పాటు దళిత, గిరిజన నాయకులు పాల్గొన్నారు.


## స్ఫూర్తిదాయకంగా తెలుగు తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 29)

కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. తెలుగు భాషకు గొడుగు పట్టి వెలుగులద్దిన గిడుగు వెంకట రామ్మూర్తి, హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ ల జన్మదినం సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ గొప్ప వ్యక్తులు చరిత్ర పుటల్లో నిలిచి ఉంటారని, భాషా విశిష్టత, క్రీడా నైపుణ్యాలలో వారి వారి విశేష సేవలను గుర్తు చేస్తూ, క్రీడా స్ఫూర్తి, ఆరోగ్యం, ఐక్యత మరియు తెలుగు భాష సౌలభ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రన్న ప్రభుత్వం రైతన్న ప్రభుత్వం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 29)

మండలంలోని దేవరాజుగట్టు గ్రామంలో కూటమి ప్రభుత్వం సబ్సిడీ పై అందించే వ్యవసాయ పిచికారి డ్రోన్ ను సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ గారు, టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ఈ డ్రోన్ ఏంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గుమ్మ గంగరాజు యాదవ్, మాజీ ఎంపీపీ చంద్రగుంట నాగేశ్వరరావు, సర్పంచ్ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచి అనుముల ప్రసాదు, నాయకులు మిల్లు కొండారెడ్డి, పాలంకయ్య, పాల్గొన్నారు.

# ఎరువులు షాపు తనిఖీ చేసిన అధికారులు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 29)

ఒంగోలు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ ఎస్పీ కొల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అధికారులు ఇన్స్పెక్టర్ సిహెచ్ రవిబాబు ఆధ్వర్యంలో పొన్నలూరు లో ప్రైవేటు ఎరువుల షాపులను తనిఖీ చేశారు. షాపులో ఎరువులు, ధరలను పరిశీలించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ లో నిల్వ ఉన్న ఎరువలకు సరైన ఫారం, ఓ సర్టిఫికెట్ లేనందున తాత్కాలికంగా రూ 55000 స్టాకును , వేణుగోపాల్ ఫెర్టిలైజర్స్ షాపులో వచ్చిన స్టాక్ ను ఈ పాస్ బుక్ లో నమోదు చేయనందున రూ 2,27571.00 ఎరువుల నిల్వను తాత్కారికంగా అమ్మకాన్ని నిలుపుదల చేస్తున్నట్టు మండల వ్యవసాయ అధికారి వి రాము తెలిపారు. రాము మాట్లాడుతూ డీలర్లు అందరూ తప్పనిసరిగా స్టాక్ బోర్డులో ఎప్పటికప్పుడు స్టాక్ నిలవాలని చూపిస్తూ ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలని రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, అలాగే ఎరువులు సప్లై చేసే వారి నుండి ఓ ఫామ్ తీసుకోవాలని సూచించారు. ఇన్స్పెక్టర్ వెంట తాసిల్దార్ వివిఎస్ పాల్, కానిస్టేబుల్ కృష్ణ, సుధీర్ షాపు యజమానులు ఉన్నారు.



